కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 11, జనవరి 2026 | 16 పేజీలు



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

2వ పేజీలో...



# క్రీడా మైదానం కోసం.. కృషి చేస్తా

**కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం...**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**కోరుట్ల, ప్రభాతవార్త :** క్రికెట్ క్రీడా అభిమానుల కోసం క్రికెట్ మైదానం కోసం తన వంతు కృషి చేస్తానని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కోరుట్ల పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీస్తు శేషులు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ క్రికెట్ టోర్నీ ని 2026 సీజన్ 6 ను మంత్రి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల నియోజకవర్గ సభ్యులు డాక్టర్ యం. సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి శేఖర్ రావు, జిల్లా సుపరెం డెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ లు ప్రారంభించారు.

ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమ శిక్షణ సమన్వయం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు.

2 లో..



2 లో..

# గోదావరిఖనిలో భారీ ప్రజాసభకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ డిప్యూటీ సీఎం, మంత్రులు రాక**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న భారీ ప్రజాసభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు ఈ సభలో పాల్గొననుండటంతో పట్టణం



2 లో..

# ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నిలబడి పరిష్కరిస్తున్నాం

**మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**అభివృద్ధి పనులకు శంకస్థాపన, ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన**

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నిలబడి వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ మునిసపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లి 1వ వార్డు, 2వ వార్డు పరిధిలో 23లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కోసం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాత్రాజుపల్లిలో

## క్రీడా మైదానం కోసం కృషి చేస్తా

**(మొదటి పేజీ తరువాయి..)**

కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ క్రికెటర్ టోర్నీ వంటి పోటీలు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఎంతో దోహదపడతాయని, క్రీస్తు శేషులు జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఇట్టి క్రికెట్ టోర్నీని నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, క్రీడలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కోరుట్ల జగిత్యాల క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఇటీవల కోరుట్ల క్రీడాకారుల కోసం క్రీడామైదానం కొరకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని త్వరలోనే నిధులు మంజూరు చేయించి క్రీడా మైదానం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జువ్వాడి బ్రదర్స్ కు క్రీడల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఇందుకు నిదర్శనం అన్నారు జగిత్యాల నియోజకవర్గంలో జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం కొరకు పద ఎకరాల స్థలాన్ని చూపించడం జరిగిందని, పాటి స్థలాన్ని మంజూరు చేయించి క్రీడా మైదానం ఏర్పాటు కోసం కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ని కోరారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం నూతన పరిచయాలు ఏర్పడతాయన్నారు. డ్రగ్స్ నియంత్రణ కొరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి డ్రగ్స్ గంజాయి రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేయడానికి డిజిపి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ గంజాయి డ్రగ్స్ రహిత జిల్లాగా జగిత్యాల ను ఏర్పాటు చేసేందుకు గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం కోరుట్ల నియోజకవర్గ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కోరుట్ల పోలీసుల కృషి అభినందనీయమన్నారు. కోరుట్ల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని క్రీడాకారుల కోసం క్రీడా మైదానం కావాలని కోరగా ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి క్రీడా మైదానం కొరకు స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడా మైదానం అభివృద్ధి కోసం నిధులు మంజూరు అయ్యే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ని కోరారు. క్రికెట్ అంటే క్రేజ్ అధికంగా పెరిగిందని అందులో భాగంగానే ఐపిఎల్ మాదిరిగానే కోరుట్లలో కేపీఎల్ టోర్నమెంట్ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇటీవల ఐపిఎల్ కు సెలెక్ట్ అయిన అమన్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభను కనబడుచుకోవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐదు కోట్ల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు మంజూరు చేయించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ని జువ్వాడి నర్సింగరావు కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలో డ్రగ్స్ గంజాయి కొరకు కృషి చేస్తున్న పోలీసు అధికారులను అభినందించారు జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయని ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు ఉన్నాయని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి మంత్రి లక్ష్మణ్ కుమార్ కు కానుకగా ఇద్దామన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందయ్య మాట్లాడుతూ క్రీడలతో ఉత్సాహం శారీరకదృఢత్వం పెరుగుతుందని స్నేహభావం పొందుతుందన్నారు. తాను కూడా ఒకప్పటి వాలీబాల్ క్రీడాకారుడను అన్న విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువతను డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలతో మానసిక శారీరక దృఢత్వం పెంపొందుతుందని నూతన పరిచయాలు ఏర్పడతాయని తెలిపారు. యువత క్రీడల వైపు మొగ్గు చూపాలని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల కేసులతో జీవితాలు అతలాకుతలం అవుతాయని కావున యువత మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జువ్వాడి శేఖర్ రావు, మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, స్థానిక కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, క్రీడా నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖనిలో భారీ ప్రజాసభకు సర్వం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సభకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు హాజరుకానున్నారు. వీరంతా హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లలో గోదావరిఖనికి చేరుకోనున్నారు. సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శనివారం స్వయంగా పరిశీలించారు. వేదిక ఏర్పాటు, సీటింగ్ వ్యవస్థ, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లతో పాటు భద్రతా చర్యలను క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ముఖ్య నేతల రాక నేపథ్యంలో సభా ప్రాంగణ పరిసరాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టగా, కొన్ని మార్గాల్లో వాహనాల మళ్లింపు ఉంటుందని అధికారులు ప్రకటించారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో అదనపు బలగాలు, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేపట్టారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అదనపు కలెక్టర్ జల్దా అరుణ శ్రీతో పాటు సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాసభ విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.

## ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నిలబడి పరిష్కరిస్తున్నాం

**(మొదటి పేజీ తరువాయి..)**

సుమారు కోటి 43లక్షలతో పేద ప్రజలకు ఉపయోగ పడేలా ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందన్నారు. ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం వలన చుట్టూ పక్కల గ్రామాలకు శాత్రాజుపల్లి ఒక హబ్‌గా మారుతుందని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రి ప్రారంభం చేసుకుందామన్నారు. అనంతరం 1కోటి 43లక్షలతో నిర్మాణం అవుతున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మాజీ కౌన్సిలర్ సంగ హన్మవ్వ, డిసిసి ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్, నాయకులు లింగంపల్లి కిరణ్, పొన్నాల మోహన్, స్తంభంపల్లి తిరుపతి, కిషన్, తిరుపతి, అంజయ్య, కొమురయ్య, లక్ష్మీ రాజం తదితరులున్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారుజగిత్యాల పట్టణంలో 36 42 43 వార్డులలో 1 కోటి 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి పనులను శనివారం పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ అనంతరం మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం కోసం పనులు చేపట్టామని, తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగింది అని అన్నారు. పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి 25 కోట్ల తో పనులు శరవేగంగా జరుగుతున్నాయి..4520 మంది నిరుపేదల కోసం డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయటం జరిగింది. 34 కోట్ల తో డబల్ బెడ్ రూం ఇండ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పన చేస్తున్నామని అన్నారు. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ లోన్ ద్వారా 62.5 కోట్లు మంజూరు చేయటం జరిగింది...త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా 5 కోట్ల తో ప్యాకేజీ చేసి పట్టణంలో శరవేగంగా పనులు చేపడతాం...

నాణ్యతతో పనులు జరుగుతున్నాయి.. అభివృద్ధి పనుల సమయంలో ప్రజలు సహకారం అందించాలని కోరారు. 30ఫీట్లకు తక్కువ కాకుండా రోడ్లు ఉండాలి అని ప్రజలను కోరుతున్నా... విమర్శలకు అభివృద్ధి పనులతో బదులిస్తా...జగిత్యాల పట్టణ ప్రజలు చైతన్య వంతులు అన్ని గమనిస్తున్నారు .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు మన్సూర్, గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, అహమ్మద్, బోడ్ల రాజు, చెట్పల్లి సుధాకర్, కప్పల శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నది ఒకటే జిందగీ క్షణికావేశానికి బలవుతున్న నిండు జీవితాలు

**రోజు రోజుకీ పెరుగుతున్న బలవన్మరణాలు**

**కన్నవారికి కడుపుకోతని మిగుల్చుతున్న వైనం**

**అభాగ్యులుగా చిన్నారులు**

**ఒక్క క్షణం ఆలోచిస్తే జీవితంలో గెలిచినట్లే**



అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 10

తల్లిదండ్రులు తిట్టారనో, ప్రేమ విఫలమైనదనో, ప్రేమించిన మనిషి మోసం చేశాడనో, పరీక్షలు తప్పారనో, గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశంలో నిండు జీవితాలు బలైపోతున్నాయి. ఒక్క క్షణం ఆలోచన లేకుండా ఆవేశానికి లోనై తీసుకునే నిర్ణయాలతో బలవుతున్న జీవితాలు కన్న వారికి కడుపుకోతను మిగుల్చుతున్నాయి. భర్త తిట్టాడని భార్య, ప్రేమించిన యువకుడు మోసం చేశాడని ప్రేమికురాలు, కొడుకు మందలించాడని వృద్ధాప్యంలో వున్న ఒక తండ్రి ఇలా ఎందరో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ మరణాలు లెక్కలకు కొన్ని వస్తే లెక్కకు మించి ఎన్నో ఉన్నాయి. అయిదు ఆరు సంవత్సరాల వయసులో పిల్లలు ఉన్నప్పుడు తమ కన్న తల్లి చనిపోతే ఆ చిన్నారుల ఆలనా పాలనా చూసేది ఎవరు. ఈ బలవన్మరణాలు ఎందరో చిన్నారుల పసి హృదయాలను గాయపరుస్తున్నాయి. ఏమి జరిగిందో తెలవదు, చుట్టు పక్కల ఉన్నవారు ఎందుకు ఏడుస్తున్నారో తెలువదు, నిన్నటిదాకా తనను అల్లారుముద్దుగా ఎత్తుకున్న తన తల్లి చేతులు ఎందుకు అచేతనంగా పడిపోయి ఉన్నాయో తెలవదు, నాన్నా, నా చిట్టీ, నా బంగారం అని అల్లారుముద్దుగా గుండెలకు హత్తుకొని ముద్దులు కుమ్మరిస్తూ మాట్లాడిన గొంతు ఎందుకు మూగబోయిందో తెలువదు, ఆ పసిపిల్లల గుండెలలో రగులుతున్న ఆవేదనను అర్థం చేసుకునేది ఎవరు. ఒక్క నిమిషం ఆలోచించివుంటే వారిని కన్నందుకు వారి జీవితాన్ని, భవిష్యత్ ను అత్యంత వైభవంగా తీర్చిదిద్దే ప్రాణాలు నిలిచి ఉండేవి. ఈ బలవన్మరణాలు ఎక్కువగా ప్రేమ సమస్యలు, ఆర్థిక సమస్యలు కుటుంబ కలహాల వంటి సమస్యల తో జరుగుతున్నాయి. క్షణికమైన ఆవేశానికి లోనై తీసుకునే నిర్ణయాలు ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది. ఒక క్షణం ఆలోచించి ఉంటే మనల్ని నమ్ముకుని జీవించేవాళ్లు మన మీద ఆధారపడేవాళ్లు మన కన్నబిడ్డల భవిష్యత్తు ఏమిటో అన్న ఆశలు ఉండేవి. ప్రేమికుడు మోసం చేశాడని ప్రేమికురాలు ఆత్మహత్య, తను చేసిన తప్పు తెలిసి వచ్చేవరకు తన జీవితంలో ముందుకు సాగలేమని, తన తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పుకోలేనని ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు లేకపోలేదు. ఎన్నో ఆశలతో కని పెంచి ఉన్నత విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో తమ పిల్లలను ఒక మంచి గుర్తింపు తీసుకురావాలని ఆరాటపడే ఆ తల్లిదండ్రుల కలలు కల్లలు గా మిగిలిపోయి కడుపుకోతకు దారితీస్తుంది. ఆ బాధను తీర్చే వారెవరు. తను కన్న కొడుకు ఏమరపాటులో, పని ఒత్తిడిలో ఏదో ఒక మాట అన్నాడని వృద్ధాప్యంలో వున్న తండ్రి ఆత్మహత్యాప్రయత్నం, ప్రతి దానికీ ఆత్మహత్య సమాధానం కాదు. నూటికి 90 శాతం జనాభాలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమస్యతో బాధపడేవారే ధనికుడైన పేదవాడైన సమస్యలు లేని వారు ఉండరు. సమస్యను ఎదిరించి ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఈ ఆత్మహత్యే శరణ్యం కాదు. నేటి సమాజంలో ఎన్నో రకాల చట్టాలు, ఎన్నో న్యాయస్థానాలు ప్రజలకోసం ఉన్నాయి. ఉన్నది ఒకటే జీవితం, కన్నవారికి కడుపుకోతను మిగిల్చి, చిన్నారులను కన్నతల్లి ప్రేమకు నోచుకోని అభాగ్యులుగా మిగిల్చే బలవన్మరణాలు సమస్యలకు పరిష్కారం కావు. సమస్య ఎదురయ్యిందంటే జీవితంలో ఓడిపోలేదు. ఒక్క క్షణం ఆలోచిస్తే గెలుపు సొంతమవచ్చు.

# ధనీబుల్స్ ఫైనాన్స్ పేరుతో తక్కువ వడ్డీరేట్లకు లోన్స్ అంటూ మోసాలు

**అంతరాష్ట్ర సైబర్ ప్రధాన నిందుతుడు అరెస్ట్.. రిమాండ్‌కి తరలింపు**

**వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి**

**వేములవాడ రూరల్, ప్రభాతవార్త:**

ఫైనాన్స్ పేరుతో తక్కువ వడ్డీరేట్లకు లోన్స్ అంటూ మోసాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర నిందితుడిని వేములవాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు శనివారం రూరల్ సర్కిల్ పోలీసు స్టేషన్ లో మీడియాకు, ఏఎస్పీ రుత్విక్ సాయి వివరాలను మీడియాకు వెల్లడించారు. బీహార్ రాష్ట్రం, బహుదూర్పుర్ గ్రామానికి చెందిన లక్కీ కుమార్ గతంలో హైదరాబాద్‌లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహించడంతో, వ్యాపారంలో నష్టాలు వచ్చాయి. దీంతో లక్కీ కుమార్ తిరిగి బీహార్‌కు వెళ్లాడు. అనంతరం ఆన్‌లైన్ లోన్ల పేరుతో ప్రజలను మోసం చేయాలని పథకం రూపొందించాడు. అందులో భాగంగా నిందితుడు తన సహచరులైన అనిల్ నాయక్, బోడ రజిత , భరత్ రాజ్ లతో కలిసి ఫేస్‌బుక్‌లో ఇండియాబుల్స్ ధనీ లోన్స్ అనే పేరుతో నకిలీ పేజీని సృష్టించి, తక్కువ వడ్డీ రేట్లతో లోన్లు ఇస్తామని ప్రచారం చేసాడు. ఆ పేజీని సందర్శించిన వారి ఫోన్ నంబర్లను సేకరించి, వారికి ఫోన్ చేసి లోన్ వివరాలు చెబుతూ నమ్మకం కలిగించాడు. ఈ క్రమంలో బాధితుల నుంచి ఆధార్ కార్డు, పాన్ కార్డు తదితర గుర్తింపు పత్రాలు సేకరించి, లోన్ ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఛార్జీల పేరుతో డబ్బులు వసూలు చేసి, అనంతరం లోన్ మంజూరు చేయకుండా మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బులను వివిధ స్కానర్ కోడ్‌లు, మినీ ఏటీఎం కేంద్రాల ద్వారా తీసుకొని నగదుగా మార్చుకునేవారని ఏఎస్పీ తెలిపారు. అందులో భాగంగా ఫజుల్ నగర్ గ్రామానికి చెందిన పొగుల మల్లేశం అనే వ్యక్తికి కాల్ చేసి సమాజిక మాధ్యమాల్లో , ఇండియా బుల్స్ ధనీ ఫైనాన్స్ తక్కువ వడ్డీ రేట్లకు లోన్లు ఇస్తున్నట్లు చూసి అట్టి లింక్ ఓపన్ చేయగా తన మొబైల్ ఫోన్ కి కాల్ చేసి మీకు రూ. 5 లక్షల లోన్ వస్తుంది అని తెలుపగ, వారి మాటలను నమ్మిన బాధితుడు అందుకు కాను వాళ్ళు చెప్పిన విధంగా ప్రాసెసింగ్ ఫీజు అని విడుతల వారిగా రూ. 1,18,400/ పంపడం జరిగింది. అనంతరం కూడా లోన్ కి సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో మోసపోయామని తెలుసుకున్న బాధితులు, జిల్లా సైబర్ క్రైమ్ లో పిర్యాదు చేయగా వేములవాడ రూరల్ స్టేషన్ లో కేసు నమోదు చేసి గతంలో లక్కీ కుమార్ కి



సహకరించిన ముగ్గురు వ్యక్తులను అనిల్ నాయక్, బోడ రజిత, భరత్ రాజ్ లను అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. తాజాగా ప్రధాన నిందుతుడు లక్కీ కుమార్ ని వేములవాడ రూరల్ సి.ఐ ఆధ్వర్యంలో సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం కానిస్టేబుల్ కిట్టు, చందు టీమ్ హర్యానాలో అదుపులోకి తీసుకొని శనివారం రిమాండ్ కి తరలించారు. నిందుతునిపై దేశవ్యాప్తంగా నేషనల్ క్రైమ్ రికార్డు పోర్టల్ లో 30 ఫిర్యాదుల వరకు ఉన్నట్లు ఏఎస్పీ తెలిపారు. ప్రజలు ఆన్‌లైన్ లోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింక్స్, ఫేస్‌బుక్ పేజీలను నమ్మి వ్యక్తిగత వివరాలు లేదా డబ్బులు పంపవద్దని పోలీసులు హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930ను సంప్రదించాలని సూచించారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గుల పోటీలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలో వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ స్టాఫ్, సపోర్టింగ్ స్టాప్, మిగతా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రంగు రంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. పోటీలో గెలిచిన వారిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, సిబ్బంది ఉన్నారు.

# నిషేధిత చైనా మాంజ విక్రయిస్తున్న రెండు షాపులపై దాడి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలో నిషేధిత చైనా మాంజ విక్రయిస్తున్న రెండు షాపుల పైన దాడి చేసి వారి వద్ద ఉన్న నిషేధిత చైనామాంజను సీజ్ చెసి వారిపై కేసులు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. పట్టణానికి చెందిన ఉప్పుగల యశ్వంత్, సిరిపురం శ్రీకాంత్ లు నిషేధిత చైనా మాంజా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు దాడులు చేపట్టామన్నారు. కోరుట్ల పట్టణంలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజ అమ్మిన, దానిని ఉపయోగించి ఎవరైనా గాలిపటాలు ఎగురవేసిన, అట్టి చైనామాంజ వలన ఎవరు గాయపడిన కూడా వినియోగించిన వారిపై, అమ్మిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్సై రామచంద్రం, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు

# తల్లి మందలించిందని యువకుడి ఆత్మహత్య

**-కొద్ది రోజుల క్రితం మృతుడి బావ ఆత్మహత్య**

**-శోఖసంద్రం లో కుటుంబ సభ్యులు**

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



ఒకే కుటుంబానికి చెందిన బావ ,బామ్మర్దులు కొద్దిరోజుఆత్మహత్య చేసుకోవడంతో మండలంలోని రాపల్లి గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. స్థానికులు ,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలంలోని రాపల్లి కి చెందిన మారంపల్లి రాధ కు ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె కాగా కుమార్తెకు వివాహం చేయగా అల్లుడు హరీష్, బిడ్డ కుటుంబ సభ్యుల తో కలిసి రాపల్లి లోనే ఉంటున్నారు. కొద్దిరోజుల క్రితం హరీష్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ బాధ నుండి తేరుకోకముందే చిన్న కుమారుడు ఆత్మహత్యకు పాల్పడడటంతో కుటుంబం శోకసంద్రంలో మునిగి పోయింది .ఇటీవలే ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణం చేసుకుంటుండగా నిర్మాణానికి ఎలాంటి ఆర్థిక సహకారం అందించడం లేదని చిన్న కొడుకు అయినా పవన్ కళ్యాణ్ (22) ను తల్లి మందలించడంతో కోపంతో క్షణికావేషంలో కొత్తగా నిర్మిస్తున్న ఇంటిలోని దర్వాజకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కొద్దిరోజుల తేడాతో కుటుంబంలో ఇద్దరు ఆత్మహత్య చేసుకోవటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లి రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**-యాజమానుల పై కేసు నమోదు -ఎస్ఐ ప్రశాంత్ రెడి**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలంలోని వట్టిమల్ల గ్రామంలో మూలవాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. చందుర్తి మండలంలోని సనుగుల గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లు, వట్టిమల్ల గ్రామానికి చెందిన ఓ ట్రాక్టర్‌ను రాత్రి పట్టుకుని పోలీస్స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 12న సిఎం కప్ 2వ ఎడిషన్ టార్చ్, క్రీడా జ్యోతి ర్యాలీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

సిఎం కప్ 2వ ఎడిషన్‌లో భాగంగా ఈ నెల 12న టార్చ్, క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ.సురేష్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నెల 12న ఉదయం 10గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమై బస్టాండ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేరాలు-దారుణాలు



# డ్యూటీలో హార్ట్‌అటాక్‌తో కాంట్రాక్టు కార్మికుడు మృతి

**-పూర్తి నష్టపరిహారం అందిస్తామని యాజమాన్యం హామీ**

**గోదావరి ఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ-1 ఏరియా హాస్పిటల్‌లో డ్యూటీ నిర్వహిస్తున్న సమయంలో హార్ట్‌అటాక్‌తో కాంట్రాక్టు కార్మికుడు ప్రేమ్‌కుమార్ మృతి చెందారు. ఈ ఘటన గురువారం చోటు చేసుకుంది. విధుల్లో ఉన్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే ఆయన ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాన్ని సింగరేణి హాస్పిటల్ నుంచి స్వగ్రామానికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని తరలించే విషయంలో స్పష్టత లేకపోవడంతో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కన్‌సింగ్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి, మృత కార్మికుడికి రావాల్సిన అన్ని హక్కులు, ప్రయోజనాలు పూర్తిగా అందేలా చూడాలని సూచించారు. అనంతరం ప్రేమ్‌కుమార్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా డీవై సీఎంఓ లక్ష్మీ ప్రసన్నకుమార్‌ను కలిసి, డ్యూటీలో మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడికి తక్షణమే నష్టపరిహారం, ఇతర బెనిఫిట్లు అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమం, ధర్నా చేపడతామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన అధికారులు వెంటనే కొత్తగూడెం సీఎంఓ కిరణ్‌తో చర్చలు జరిపారు. అన్ని నిబంధనల ప్రకారం మృత కార్మికుడికి రావాల్సిన బెనిఫిట్లు, నష్టపరిహారం పూర్తిగా అందిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. అలాగే కిమ్స్‌కు లేఖ రాసి నష్టపరిహారం అంశాన్ని పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. ఈ విషయమై వెంకటేశ్వర్లు, బాలకోటయ్యలతో కూడా ఫోన్ ద్వారా చర్చలు జరిగినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం ఎప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి అంశాన్ని యాజమాన్యంతో చర్చించి, అవసరమైతే పోరాట మార్గంలో ముందుకెళ్లి కార్మికుల హక్కులు సాధిస్తామని స్పష్టం చేశారు. కాంట్రాక్టు కార్మికుల విషయంలో అన్ని ఏరియాల్లో పనిచేస్తున్న కార్మికులకు సింగరేణి హాస్పిటల్ అధికారులు న్యాయం చేయాలని కోరారు. ఈ ఘటనలో వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడిన డీవై సీఎంఓ లక్ష్మీ ప్రసన్నకుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అల్గునూర్ వంతెన పై కారు దగ్ధం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో లోని అల్గునూర్ వంతెన పై శనివారం కారులో మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధం అయ్యింది. దీనితో అక్కడ ఏమి జరుగు తుందొనని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురైయ్యారు. అల్గునూర్ వంతెన పై పాత మోడల్ కారు లో అకస్మాత్తుగా మంటలు పడముతో ఆరులో ఉన్న వ్యక్తులు బయటకు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. కారులో పెద్ద ఎత్తున మంటలు రావడంతో అలుగునూర్ నుండి కరీంనగర్ వెళ్లే ప్రయాణికులు తీవ్ర భయాందోళన గురయ్యారు. స్థానికుల సమాచారం మేరకు పోలీస్, ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అర్పారు. పోలీసులు ట్రాఫిక్ ను క్రమంబద్ధికరించారు. ఈ సంఘటన కు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మర్రి గడ్డలో మహిళా మెడలో నుంచి పుస్తెలతాడు అపహరణ

**చందుర్తి ప్రభాతవార్త:**



అనారోగ్యంతో ఇంట్లో పడుకొని ఉన్న ఓ మహిళ మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన సంఘటన చందుర్తి మండలం మర్రి గడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం దొంగతనం జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన కత్తి వేణు యొక్క తల్లికి ఆరోగ్యం బాగా లేనందున ఇంట్లో ఒంటరిగా ఉండడంతో ఈ నెల 9 మధ్యాహ్నం ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెల తాడు దొంగిలించి నట్లు ఫిర్యాదు చేయగా, ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీం కూడా వచ్చి వివరాలు సేకరించారు.




# జీవో 190 అమలుకు చర్యలు చేపట్టాలి

**జీవో 317 బాధితులకు న్యాయం చేయాలి**

**టిఆర్ టి ఎఫ్ డిమాండ్**

కథలాపూర్ ప్రభాతవార్త

జీఓ 317 అమలులో ఏర్పడిన లోపాలను సరిదిద్దుతూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ 190ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల డిప్యుటేషన్ ప్రక్రియను మున్సిపల్ ఎన్నికల కంటే ముందే పూర్తిచేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బేతి సాయికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ జీఓ 317 కారణంగా అనేక మంది ఉపాధ్యాయులు అన్యాయంగా డిస్‌లోకేటెడ్ అయి, కుటుంబాల నుంచి దూరంగా, తీవ్రమైన మానసికఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమస్యకు పరిష్కారంగా ప్రభుత్వం జీఓ 190ని జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో డిప్యుటేషన్ ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల ఉపాధ్యాయుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రత్యేకంగా డిస్‌లోకేటెడ్ ఉపాధ్యాయుల సమస్యను అదేవిధంగా డిస్ లోకేటెడ్ కాని స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు ఉన్నారని వారందరి ప్రాధాన్యతగా పరిగణించి, వారికి న్యాయం జరిగే విధంగా జీఓ 190ను అమలు చేస్తూ, పెండింగ్‌లో ఉన్న డిప్యుటేషన్ ప్రక్రియను మున్సిపల్ ఎన్నికలకు ముందే పూర్తిచేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులను ఎన్నికల విధుల్లో వినియోగించే అవకాశం ఉన్నందున, అంతకుముందే ఈ ప్రక్రియ పూర్తయితే విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.



## సమస్యలుంటే చెప్పండి సత్వరమే పరిష్కరిస్తాం

**విద్యుత్ శాఖ మెటపల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్**

కోరుట్ల, ప్రభాతవార్త :



సమస్యలుంటే చెప్పండి సత్వరమే పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ మెటపల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ అన్నారు. శనివారం పట్టణ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ రోడ్, ఇందిరమ్మ కాలనీ, ముత్యాలవాడ లో విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించిన మెటపల్లి విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ అధ్యర్యంలో విద్యుత్ అధికారులు పర్యటించిన వినియోగదారుల సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్ వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయా ప్రాంతాలలో ఉన్న విద్యుత్ సమస్యల అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్లలోపు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏడీఇ భూమేశ్వర్, ఏఇ శ్యామ్ తో పాటు విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## అయిలాపూర్ గ్రామంలో ప్రజాబాట

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శనివారం ప్రజాబాట నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రజా బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అధికారులను సంప్రదించాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తారని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కోరుట్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, నేర నియంత్రణకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీలు, జనరల్ డైరీ, రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఎస్పీ సవివరంగా పరిశీలించి, రికార్డుల నిర్వహణపై తగిన సూచనలు చేశారు. విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలని, ప్రజలకు పోలీసుల అందుబాటు మరింత పెరగాలని ఆదేశించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు...ప్రజలతో సత్సంబంధాలు, సైబర్ అవగాహన..ప్రజలతో మరింత సత్సంబంధాలు పెంచుకోవాలని, ముఖ్యంగా యువతకు సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా దొంగతనాల నివారణకు పటిష్ట పెట్రోలింగ్‌సంక్రాంతి పండుగ సమయంలో చాలా మంది స్వగ్రామాలకు వెళ్లడం వల్ల ఇళ్లు ఖాళీగా ఉండే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని దొంగలు తమకు అనుకూలంగా మలుచుకునే ప్రమాదం ఉన్నందున, పటిష్టమైన పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ వెంట డీఎస్పీ రాములు, కోరుట్ల, మెట్‌పల్లి సీఐలు సురేష్, అనిల్ కుమార్, ఎస్ఐ చిరంజీవిలున్నారు.

## నాగ్ స్ట్రైకర్ టీమ్ జెర్సీ ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్డులో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో కోరుట్ల ప్రీమియం లీగ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా నాగ్ స్ట్రైకర్ టీమ్ జెర్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాడవేని నరేష్ మాట్లాడుతూ క్రీడాకారులు కేపీఎల్ లో అత్యంత ప్రతిభ కనబరిచి కప్ సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, నాగ్ స్ట్రైకర్స్ ఓనర్ పుప్పాల నాగరాజు, కెప్టెన్ పుదారి మహేష్, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

కథలాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన వేముల చొక్కయ్య ఇటీవల గల్ఫ్ లో మరణించగ వారి కుటుంబసభ్యులను, కథలాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు మామ దయ్య నడిపి గంగారాం, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి తల్లి లక్షి ్మ, బొమ్మెన గ్రామానికి చెందిన బైరా మురళి, పిడుగు గంగవ్వలు మరణించగా శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి చిత్రాపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు వారి వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు

## కోరుట్ల మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా న్యాయవాది రమేష్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా న్యాయవాది కస్తూరి రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల న్యాయ సలహాలు, సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.నా నియామకానికి కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## రామకృష్ణ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

సంక్రాంతి పండగ మన తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య తెలిపారు. రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొని మన సంప్రదాయాలను తెలియజేసే విధంగా సంక్రాంతి ముగ్గులు వేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# విశ్వ భారతి పాఠశాలలో సందడి చేసిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**
విశ్వ భారతి పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పండుగ కళతో ఉట్టిపడింది. రంగురంగుల ముగ్గులు, హరివిల్లుల్లాంటి అలంకరణలతో విద్యాలయం పల్లెటూరి పండుగ వాతావరణాన్ని తలపించింది. పండుగ ప్రత్యేకతను తెలియజేసేలా విద్యార్థులు వివిధ సంప్రదాయ వేషధారణలో మెరిశారు. చిన్నారులు రైతులు, గోపాలులు, సంక్రాంతి అమ్మాయిలుగా అలరించగా.. మరి కొందరు గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే పాత్రల్లో సందడి చేశారు. విద్యార్థుల ఉత్సాహ భరిత ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంక్రాంతి సంప్రదాయానికి ప్రతీకగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు కానుకలు అందజేశారు. గురువులకు కృతజ్ఞతలు తెలిపే ఈ కార్యక్రమం పండుగకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఆశీర్వదిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. సంక్రాంతి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థుల్లో భారతీయ పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి




కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు సంస్కారాలు, సంప్రదాయాలను అలవర్చుకోవాలని సూచించారు. మొత్తంగా విశ్వ భారతి పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు పండుగ సందడితో పాటు సాంస్కృతిక విలువలను ప్రతిబింబిస్తూ అందరినీ అలరించాయి.

# తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ నియామకం

**చందుర్తి ప్రభాతవార్త:**



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా దివాకర్, ఉపాధ్యక్షులు గా మహేష్, అవునూరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా నాగెల్లి గణేష్, అజీమ్, సలహాదారులు గా గాలిపెల్లి ఎల్లయ్య, గంగారాం నితీష్, అట్టపెల్లి సతీష్, కొలకాని రమేష్, అజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కపిల్ల శంకర్, ఉప సర్పంచ్ హరీష్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సన్‌షైన్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**




మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఉన్న సన్‌షైన్ లెర్నింగ్ పాఠశాల లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఆరెల్లి రమేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల కారస్పాండెంట్ సయ్యద్ నజీర్ కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పిల్లల్లో నాటేందుకు ఇలాంటి ముగ్గుల పోటీలు ఎంతో అవసరమని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లలలో దాగి ఉన్న కళాప్రతిభను వెలికి తీయడమే కాకుండా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల కారస్పాండెంట్ సయ్యద్ నజీర్ మాట్లాడుతూ, విద్య అనేది కేవలం పుస్తక పరిమితమే కాకుండా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలని అన్నారు. సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులలో సృజనాత్మకత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నామని వివరించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. శ్రీలేఖ మొదటి బహుమతిగా రూ. 3,333, ఎస్. అనుష ద్వితీయ బహుమతిగా రూ. 2,222, కవిత తృతీయ బహుమతిగా రూ. 1,111 నగదు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పింగిలి మల్లారెడ్డి, నవీన్, రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రోడ్డుకు ఇరువైపులా ముళ్ల పొదలు తొలగింపు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలంలోని జూలపల్లి,అబ్బాపూర్ గ్రామాల మధ్య రోడ్డుకీ ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగి వాహనదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారడంతో రెండు గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు బ్లేడు ట్రాక్టర్ ఉపయోగించి ముళ్ల పొదలను తొలగించడం జరిగింది. త్వరలోనే రెండు గ్రామాల మధ్య వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇరు గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,జూలపల్లి ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,వార్డు సభ్యులు మేరుగు రమేష్,ఆవుల రాజు,బోడిగే లక్ష్మణ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్,మల్లెత్తుల సంతోష్,అమరగాని రాజేశం,కొమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన ఎంఐఎం నూతన కార్యవర్గం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని జగిత్యాల పట్టణ ఎంఐఎం నూతన కార్యవర్గం కలిశారునూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంఐఎంపట్టణ అధ్యక్షులు సమీరుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రజియోథీన్ మాజీ కౌన్సిలర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నుమాన్, ట్రెజరర్ అసద్ జాయింట్ సెక్రటరీలు వాజీద్ తౌసిఫ్ అనీస్ పట్టణ కార్యవర్గ సభ్యులు.

# గాయపడ్డ కాంగ్రెస్ నాయకుడికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరామర్శ

**గోదావరిఖని ,ప్రభాతవార్త;**



కాలి గాయంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు దీటి బాలరాజును రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరామర్శించారు. శనివారం మధ్యాహ్నం రామగుండంలోని బాలరాజు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాలరాజుకు అవసరమైన సహాయం ఏదైనా ఉంటే తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం కాంగ్రెస్ సంప్రదాయమని పేర్కొన్నారు. ప్రజాపక్షపతి నాయకుడిగా పార్టీ శ్రేణుల సమస్యలను తనవిగా భావిస్తూ ముందుకు సాగుతున్న రాజ్ ఠాకూర్ పరామర్శను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. కష్టకాలంలోనూ నాయకత్వ బాధ్యతతో ముందుండే ఆయన వైఖరిపై ప్రశంసలు వ్యక్తమయ్యాయి.

# బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో పలు శివాలయాలలో పూజలు

**వేములవాడ రూరల్, ప్రభాతవార్త:**
నాగయ్య పల్లి నూకలమర్రి గ్రామాలలోని శివాలయాలలో, బీజేపీ వేములవాడ రూరల్ మం వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1026 సంవత్సరంలో ఘజినీ మహమ్మద్ భారతదేశంపై దండయాత్ర చేసి హిందువుల సంస్కృతి సంప్రదాయాలకు చిహ్నామైన ఆరాధ్య దైవమైనటువంటి సోమనాథ్ శివాలయాన్ని కూల్చివేసి హిందువులను అణిచివేసి అనేక కార్యక్రమాలు చేశారని గుర్తుచేశారు. 1000 సంవత్సరాలో ఎన్నో బాధలను ఓర్చుకుంటూ హిందువులు వారి సంస్కృతిని సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ ఆలయనికి పునర్జీవం పోస్తూ 1951లో ఇప్పటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో భక్తుల సందర్శనార్థం ఆలయాన్ని తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమనాథ్ భారతదేశం మొత్తం స్వాబిమాన్ పర్వముగా జరుపుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శిలు తోట శేఖర్, వనపర్తి పరశురాములు,కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్, శక్తి కేంద్రం ప్రముఖ్ ఉప్పుల గౌతమ్,బూత్ అధ్యక్షులు సాగర్ల నరేష్, మారం రాజేందర్, లింగంపల్లి కిషోర్, జంగం నరేష్, సీనియర్ నాయకులు చిట్టిపెల్లి రవి కిషోర్, అచ్చు తిరుపతి, చింతపంంటి ప్రకాష్, జంగం వంశీ, లింగంపల్లి అనిల్, చందనం కిషోర్, శ్రీ రామోజీ శివ, జంగం సాయి, ముదారపు మహేష్, బూరుగు శివ, పాలకుర్తి అభిరామ్ గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు



# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**మాజీ జెడ్పిటిసి నాగం**

**చందుర్తి ప్రభాతవార్త:**
క్రీడల వల్ల కీర్తి ప్రతిష్టలే కాకుండా మానసిక ఉల్లాసం లభిస్తుందని చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ అన్నారు, చందుర్తి మండలం ముడపల్లి గ్రామం లో ప్రీమియర్ సిక్వెల్ 4 క్రికెట్ టోర్నమెంట్ ను మండల నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాకారులు కోరారు, క్రీడా మైదానంలో తాగునిటి కోసం కూడా మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ కి వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమం నాయకులు చిలుక అంజిబాబు, బొడిగే అనిల్ న్యాత నవీన్,సంటి దాసు, రామిని సాయి, ధర్మపురి శ్రీనివాస్, సంజీవ్ క్రీడాకారులు, పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారులకు ఆయా గ్రామాల నాయకులు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.

# ఆపదలో అండగా నిలిచిన మిత్రులు

**రామగిరి, ప్రభాతవార్త:**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ఎర్రం శంకర్ అల్లుడు కమాన్‌పూర్ గ్రామానికి చెందిన కొంతం చందు ఇటీవల ప్రమాదానికి గురై హైద్రాబాద్‌లోని సిటీ న్యూరో సెంటర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులకు అధిక మొత్తంలో డబ్బులు అవసరం పడగా బాధిత కుటుంబానికి అండగా మేమున్నామని నాగేపల్లి ఏ బ్లాక్ యువత వైద్య ఖర్చులకు తమ వంతు సహాయంగా శనివారం కొంతం చందు తల్లీ కొంతం వనితకు రూ.16,000 ఆర్థిక సహాయం అందజేశారు. చందు వైద్యం కోసం సహాయం అందించడం పట్ల ఏ బ్లాక్ యువతకి తల్లి వనిత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పందుల సోమశంకర్, ఎర్రం శంకర్, చింతం మహేందర్, మొల్లు రాజు, జక్కుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన అయిడపు శ్రీకాంత్ ఇటీవల మృతి చెందాడు. అతని కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుండగా మృతుని స్నేహితులు అండగా నిలిచారు. స్నేహితులందరూ విరాళంగా సేకరించిన రూ.20వేలను బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పోచం దంపతుల చేతుల మీదుగా శనివారం అందజేశారు. మరణించిన స్నేహితుని కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలవడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒరగంటి సురేష్, ఆర్కుటి తిరుపతి, ఆర్కుటి రమాకాంత్, గుండు సురేష్, కందుల సంతోష్, తిప్పని హరీష్, కందుల సంజీవ్, సంతోష్, చింతల స్వప్న తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త

## ఆటో కార్మికులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఆటో కార్మికులకు ఉచిత ఇన్సూరెన్స్ చేయిస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు మరచి,వారిని విస్మరించిందని,తాను స్వంత డబ్బులతో కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఉచితంగా ఇన్సూరెన్స్ అందిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆటో యూనియన్ నాయకులతో కలిసి శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..కేటీఆర్ తరహాలో తన స్వంత ఖర్చులతో నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లందరికీ ఇన్సూరెన్స్, చలిమెడ ఆసుపత్రి హెల్త్ కార్డులు అందిస్తామని తెలిపారు.ఆటోలతో పాటు టాటా మ్యాజిక్‌లు,గూడ్స్ వాహనాల డ్రైవర్లకు,అలాగే షాపుల్లో పనిచేసే చిన్న కార్మికులకు కూడా ఇన్సూరెన్స్ కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం,మల్లాపూర్, కోరుట్ల,మెట్‌పల్లి మండలాలతో పాటు, కోరుట్ల-మెట్‌పల్లి పట్టణాల్లో పనిచేస్తున్న ఆటో,టాటా మ్యాజిక్,గూడ్స్ ఆటో డ్రైవర్లందరికీ ఇన్సూరెన్స్ అందిస్తామని తెలిపారు. అలాగే ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు కరీంనగర్‌లోని చల్మెడ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని,



ఈ సేవలు పూర్తిగా ఫ్రీగా ఉంటాయని వెల్లడించారు. ఆటో కార్మికులందరినీ ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేసి, వారికి హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ కార్డులు అందిస్తామని తెలిపారు.డ్రైవర్లకు ఇన్సూరెన్స్‌తో పాటు,వారి కుటుంబ సభ్యులకు కూడా హెల్త్ కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రెస్ విలేఖరులకు ఉచితంగా ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ అందిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,నాయకులు పూదరి సుధాకర్ గౌడ్, ఎనగందుల శ్రీనివాస్ గౌడ్,ఆకుల ప్రవీణ్, మన్నెఖాన్,పుప్పాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరాలి

బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

**మెట్ పల్లిటౌన్, ప్రభాతవార్త :** ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ పైన బీజేపీ జెండా ఎగరేయాలని, ఇందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయ కులు డాక్టర్ చిట్నేని రఘు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని బీజేపీ సొంతం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోబోతున్నామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలో సుమారుగా 49 శాతానికి పైగా బీజేపీ ఓటు బ్యాంకు పెరగడం శుభ పరిణామం అన్నారు.



గతంలో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పెరిగిన బీజేపీ ఓటు బ్యాంకు ప్రస్తుత ఎన్నికల్లో కలిసి వచ్చే అంశమని పేర్కొన్నారు. వార్డుల్లో పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అభ్యర్థిని గెలిపించు కోవడానికి సాయశక్తుల కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా కృషి చేస్తే ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించనుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మీ, జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేట విజయ్, కుదుకల రఘు, అన్ని వార్డుల బీజేపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీలో 500 మంది చేరిక.

డీసీసీ అధ్యక్షులు నందయ్య.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మెటుపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ పాగా వేసేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్య అన్నారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు సీనియర్ నాయకులు ఎస్ కే ముఖీమ్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు నందయ్య,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ సమక్షంలో శనివారం వివిధ పార్టీలకు చెందిన సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షులు





నందయ్య మాట్లాడుతూ..కోరుట్ల,మెట్పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుండి మున్సిపల్ చైర్మన్ గా ఉండాలని, అందుకు కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు అందరికి అవగాహన కల్పించి,మున్సిపాలిటీలు కైవసం చేసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ..మెట్పల్లి పట్టణ 26 వార్డులలో కాంగ్రెస్ ప్రతి కార్యకర్త సైనికులుగా ఉండి,అన్ని వార్డులు కైవసం చేసుకోవాలని, అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు క్లుప్తంగా వివరించాలని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల, మెటుపల్లి మున్సిపాలిటీ చైర్మన్లు కైవసం చేసుకుంటుందని దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,అబ్దుల్ హఫీజ్,రైసొద్దీన్,అత్తర్ జానీ లతీఫ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల ప్రజా బాట

**మల్లాపూర్, ప్రభాతవార్త:** మల్లాపూర్ మండల కేంద్రం లో గ్రామ పంచాయతీకార్యాలయం ఆవరణలో క్షేత్ర స్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు శనివారం రోజున ప్రజా బాట కార్యక్రమం గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీ.ఈ మధు సూదన్ మాట్లాడుతూ పాడైన విద్యుత్ స్తంభాలు మార్చుకోవాలని, రైతులు విద్యుత్తు స్టార్టర్ల వద్ద ఫ్యూజు లు చెడిపోతే గ్లస్ ధరించి ఫ్యూజు లు మార్చుకోవాలని ముఖ్య మైన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఏ. డీ అమరేందర్, ఏ.ఈ వినీత్ రెడ్డి, సబ్ ఇంజనీర్ మహమ్మద్ ఆలీ, లైన్మెన్ రవితేజ, అసిస్టెంట్ లైన్మెన్ రంజిత్, అన్మాండ్ సోమేష్, ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, వార్డు సభ్యులు ముష్కరి రమేష్,భుక్యా శేఖర్, కొంపల్లి రాకేష్, ముత్యాల గంగా రాజం, అరికుప్పల చిన్న రాజం,అల్లె చంద్రయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రైల్వేగేట్ వద్ద బైపాస్ నిర్మాణానికి నిధులు మంజూరు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల పరిధి లో అమ్మక పేట గ్రామ శివారులో ఉన్న రైల్వే గేట్ వద్ద బైపాస్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు బీజేపీ నాయకులు ప్రముఖ న్యాయవాది బద్దం గంగాధర్ రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల ప్రజలు మెట్ పల్లి ప్రాంతానికి వెళ్లాలంటే రైల్వే గేటు దాటుకుని వెళ్ళవలసి ఉండగా, రైల్వే గేటు పడడంతో ఆ రోడ్డుపై ప్రయాణం చేసే ప్రయాణికులు సుమారు 20 నుంచి 30 నిమిషాల వరకు నిరీక్షించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, బద్దం గంగాధర్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి పది లక్షల రూపాయలు నిధులను కేటాయించినట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత పనులు ప్రారంభం జరుగుతుందని ఆయన వివరించారు. ఆయనతోపాటు జగిత్యాల బీజేపీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఉపసర్పంచ్ గూడ రామ్ రెడ్డి, అలిశెట్టి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మండల కేంద్రం లోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సమావేశాన్ని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం



అందిస్తున్న సబ్సిడీలు, ఆర్థిక లాభాలు సాగు విధానంపై రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుకు నాలుగు సంవత్సరాల వరకు ఎకరాకు 4,200 ప్రభుత్వ సహాయం అందుతుందని తెలిపారు. ఒక్కసారి నాటిన తర్వాత ఆయిల్ ఫామ్ పంట ద్వారా సుమారు 30 సంవత్సరాల వరకు దిగుబడులు పొందవచ్చని, అలాగే కోతులు ఆయిల్ ఫామ్ చెట్లను నాశనం చేయలేవని. మార్కెటింగ్ సమస్య లేకుండా దిగుబడిని ప్రభుత్వం కంపెనీలచే నేరుగా కొనుగోలు చేసే సదుపాయం ఉందని తెలిపారు. సబ్సిడీపై ఒక్క మొక్క ధర రూ.20 కాగా, ఎకరాకు రైతు కేవలం 1,140 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ మొత్తాన్ని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల అధికారి, జగిత్యాల పేరున డిడి ద్వారా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినోద్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నేడు మెఘా జాబ్ మేళా

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మాజీ మంత్రివర్యులు జువ్వాడి రత్నాకర్ రావు స్మారకార్థం ఈనెల 11న నిర్వహించనున్న మెఘా జాబ్ మేళా ను నియోజకవర్గ నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వడి నర్సింగ రావు అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవన్ లో శనివారం ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ కు చెందిన పలు ప్రముఖ కంపెనీలకు చెందిన హెచ్ ఆర్ లు ఇంటర్వ్యూ లు నిర్వహిస్తారని,పదవ తరగతి,ఆపైన చదివిన నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జాబ్ మేళా పట్టణంలోని నరేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10నుండి 4 గంటల వరకు జరుగునని తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సోమనాథ దేవాలయం భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, జాతీయ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహాదేవాలయంగా ప్రసిద్ధి చెందిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో విశ్వనాథ ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోపి మాట్లాడుతూ సోమనాథ దేవాలయంపై జరిగిన దాడికి పురస్కరించుకొని, భారతీయ సంస్కృతి వైభవాన్ని, సనాతన ధర్మ గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెప్పే లక్ష ్యంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడుతుంది అన్నారు. విదేశీ దండయాత్రల కాలంలో ఎన్నోసార్లు విధ్వంసానికి గురైనప్పటికీ, భారతీయుల అచంచల విశ్వాసం, ధైర్యం, సంకల్పబలంతో మళ్లీ మళ్లీ పునర్నిర్మించబడిన ఈ ఆలయం దేశానికి



గర్వకారణంగా నిలిచింది అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆధ్యాత్మిక ఐక్యతను బలోపేతం చేయడం, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలనే భావనను ప్రజల్లో నాటడంప్రధాన లక్ష ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, పట్టణ మాజీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు నరసయ్య దేవరాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, కొండ నరేష్, అధికార ప్రతినిధులు చొప్పదండి శ్రీనివాస్, మోర రవి, సూరం వినయ్, ఎర్రం విజయ్, సీనియర్ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## శబరిమల బయలు దేరిన అయ్యప్ప స్వాములు



ఎల్లారెడ్డిపేట జనవరి 10 ప్రభాత వార్త

ఎల్లరెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి పొన్నంభాల సన్నీ దానం శ్రీ రామోజీ భాస్కర్ గురు స్వామి ఆధ్వర్యంలో విశ్వనాధం గురు స్వామి చేతుల మీదుగా ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్ర కు శనివారం ఉదయం బయలు దేరారు.భక్తులు అధిక సంఖ్య లో పాల్గని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో గొల్లపెల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, వంగల వసంత్, కొండ ఆంజనేయులు గౌడ్, మిట్టపల్లి లక్ష్మి ్మ నారాయణ, పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, గుర్రాల చంద్ర మోహన్, పందిర్ల నారాయణ, జనగామ గణేష్, నాంపల్లి, కంభోజు సతీష్, ప్రవీణ్, దుర్గ ప్రసాద్, భాను,

# రక్షణ పోరాటం పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటన

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో మెదక్ జిల్లాలో అంకురార్పణ చేసింది అని డిసిసి చైర్మన్ సంగీతం శ్రీనివాస్ అన్నారు . శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 5 నుంచి 6 కోట్ల మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పనికి తగిన వేతనం కల్పించేలా ఉపాధి హామీ చట్టాన్ని ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం రూపొందించింది, రోజులో రెండు నుంచి మూడు గంటలు పని కల్పించే వందరోజుల ఉపాధి హామీ గ్యారంటీ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు . కేంద్రంలో ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన బిజెపి ప్రభుత్వం పేదలకు ఉపాధినిచ్చే పథకంతో పాటు పేదలకు ఆర్థిక భారాన్ని తగ్గించే పథకాలు అన్నింటికీ తూట్లు పొడిచే విధంగా పథకాలకు మార్పులు చేస్తున్నారని మండిపడ్డారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును విబిజిరాంజీ అనే పేరుగా మార్చడంతోపాటు, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఇచ్చే నిధుల శాతాన్ని తగ్గించే విధంగా పథకంలో మార్పులు చేశారని అన్నారు. దేశంలోని రైతులు తీవ్రంగా నష్టపోయే ఈ చట్టాలు రద్దు చేయాలంటూ కాంగ్రెస్ పార్టీతో పాటు దేశంలోని అఖిలపక్షంతో కలిసి రైతులతో ఉద్యమించడంతో మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. విబిజి రాంజీ అనే పేరుతో సవరణ చేసిన చట్టాన్ని తిరిగి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా మార్చి, చేసిన సవరణలను ఉపసంహరించే వరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు

## నూతన సర్పంచ్ కు ఘన సన్మానం

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు సత్తు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ రాజ శేఖర్ రెడ్డి ని రెడ్డి సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ సర్పంచ్ గా గెలిచి తంగళ్ళపల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గా శేఖర్ రెడ్డి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు.అనంతరం ఘనంగా సత్కరించిన రెడ్డి సంఘం సభ్యులకు సర్పంచ్ శేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,రెడ్డి సంఘం అధ్యక్షులు సత్తు వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు పూర్మనీ సతీష్ రెడ్డి,క్యాషియర్ ముత్తంగి మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ముత్తంగి ప్రతాప్ రెడ్డి,రెడ్డి సంఘ నాయకులు సత్తు రామ్ రెడ్డి,సత్తు శ్రీనివాస్ రెడ్డి, సంఘ సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సోమనాథ్ స్వాభిమాన పర్వం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అమర్నాథ్ ఆలయం పై ఘజినీ మహమ్మద్ దాడి చేసి కూల్చి వేయడాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో సోమనాథ్ స్వభిమాన పర్వ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బిజెపి ఆదేశాల మేరకు మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన మండల కేంద్రంలోని రామాలయ శివారులోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమనాథ్ శివాలయం పై అనగరిక దండయాత్ర జరిగి నేటికీ వెయ్యి సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మలేష్ యాదవ్, సీనియర్ బిజెపి నాయకులు పత్తి స్వామి, కిషన్ రావు, డాక్టర్ సత్యనారాయణ, రమేష్, నర్సింలు, శ్రీనివాస్ చారి, పర్శ తిరుపతి, దేవేందర్ యాదవ్, దేవేందర్ నాయక్, స్వామి, తిరుపతి రాజు లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## టిటిసిడిఎ అధ్యక్షులకు ఘనంగా సన్మానం



గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కొత్తపల్లి శ్రీనివాస్ ను శనివారము గంభీరావుపేట మండల మెడికల్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. సిరిసిల్లలోని శ్రీనివాస్ స్వగృహంలో శాలువాతో సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండల అసోసియేషన్ పక్షాన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానం చేసిన వారిలో మండల మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి వీరవేణి సంజీవ్, కోశాధికారి కోటగిరి రాజేష్, సంఘ సభ్యులు పందిరి శ్రీనివాస్, డాక్టర్ సత్యనారాయణ, చికోటి మారుతి, మల్లేష్, నరేందర్, బాలకిషన్ లతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సైన్స్ ఫెస్టివల్ కు ఎంపికైన విద్యార్థి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వడ్నాల రేష్మ జాతీయ స్థాయి సైన్స్ ఫెస్టివల్ కు ఎంపికైనట్లు గైడ్ మహేష్ చంద్ర శనివారం పేర్కొన్నారు.కామారెడ్డి జిల్లాలోని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లోనిర్వహించిన రాష్ట్రస్థాయి రాజ్యస్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని నందు రూపొందించిన స్మార్ట్ గ్లౌజ్ అనే ప్రాజెక్టు హెల్త్ అండ్ హైజిన్ అనే ఉప అంశం నందు ఉత్తమంగా నిలబడి జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమలత,గ్రామ సర్పంచ్ మామిడి రాజు,ఉపసర్పంచ్ మూగు నాగరాజు,వార్డు సభ్యులు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కూనబోయిన వినోద,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రేష్మను అభినందించారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### .జిల్లా క్రికెట్ అధ్యక్షుడు లింగారెడ్డి..సంక్రాంతి సందర్భంగా గండి లచ్చపేట లో క్రికెట్ పోటీలు

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం గండి లచ్చ పేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉప సర్పంచ్ పుట్ట భాను గ్రామ యువకులకు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు.ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పుర్మాని రామ్ లింగారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు.గెలుపోటములు,సహజమని యువతకు సూచించారు.ఈ క్రికెట్ టోర్నీ ప్రైజ్ మనీ 10000 పదివేల రూపాయలు ఉపసర్పంచ్ పుట్ట భాను అందజేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పుర్మాని రామ్ లింగారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని,సర్పంచ్ లు జంగిటి అంజయ్య,సాగర్,ఉప సర్పంచ్ లు పుట్ట భాను,సందీప్,ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్,నాయకులు జూపల్లి రాజేశ్వర్ రావు,పొన్నం లక్ష ్మణ్, మునిగల రాజు,చుక్క శేఖర్,భరత్,ఎగుర్ల ప్రశాంత్,గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చన్న గారి శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోన్ల శ్రీశైలం,గ్రామ పెద్దమనిషి దేవుని నరసయ్య,వార్డ్ మెంబర్లు,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకి పాత పెన్షన్ వర్తింపజేయాలి

- సిపిఎస్ రద్దు చేయాలి
- ఎమ్మెల్యేకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ వినతిపత్రం

**జగిత్యాల ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ క్యాంప్ ఆఫీసులో టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యాంసుందర్, అంబటి భువనేశ్వర్ల ఆధ్వర్యంలో కలిసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సాంకేతికంగా నూతన పెన్షన్ పథకం అమలు చేసే తేదీ నాటికి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవడం వారికి హాల్ టికెట్లు మంజూరై పరీక్ష రాయడం జరిగింది. కేవలం ఫలితాలు మాత్రమే రాలేవు కావున సాంకేతికంగా అర్హత ఉంది కావున ఈ మధ్యకాలంలోనే కేంద్ర ప్రభుత్వం సైతం వారికి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. కావున తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా కోరడం జరిగింది. గురుకులాలకు ఒకే సమయసారిని పాటించాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను పరీక్ష టెట్ నుంచి మినహాయించాలని, కేజీబీ ఉపాద్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే మాట్లాడుతూ పై ఉపాధ్యాయుల సమస్యలను అన్నింటిని రాష్ట్ర ముఖ్య మంత్రికి దృష్టికి తీసుకెళ్లి



పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ టి.శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జయంత్ కుమార్, కార్యదర్శులు పివి ప్రసాద్, శ్రీధర్, ఓట్ కన్వీనర్ వేముల శ్రీనివాస్ ఇతర జిల్లా మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరుల సంక్షేమమే ప్రధాన ఎజెండా

**-టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

విలేఖరుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పని చేస్తామని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశాల్లో చర్చించిన పలు సమస్యలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. కార్యవర్గ సభ్యులందరూ సమిష్టిగా కృషి చేసి యూనియన్ బలోపేతానికి సహకరించాలన్నారు. జిల్లాలో ప్రతి సభ్యుడికి ఐడి కార్డులు ఇవ్వడంలో కొంత వరకు జాప్యం జరిగిందన్నారు. జిల్లాలో నూతన సభ్యత్వాలు వేగవంతంగా పూర్తి చేసిన తర్వాత ఐడి కార్డులు అందజేస్తామని వివరించారు. నూతన సభ్యత్వాలు మెట్పల్లి, రాయికల్, జగిత్యాల నుండి మాత్రమే వచ్చాయని మిగతా మండలాల నుండి కూడా అర్హత గల ప్రతి జర్నలిస్ట్ కు సభ్యత్వం ఇప్పించే విధంగా చూడాల్సిన బాధ్యత కార్యవర్గ సభ్యులందరిపై ఉందని అభిప్రాయ పడ్డారు. నూతన కార్యవర్గం ఎన్నికై 6 నెలలు గడుస్తున్నా ఇంకా కొన్ని మండలాల్లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించలేకపోయామన్నారు. ఇక నుండి వారానికిఒక మండలంలో పర్యటించి అక్కడి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యూనియన్ లో ప్రాతినిత్యం లేని మండలాల నుండి జిల్లా కమిటీలో, అనుబంధ కమిటీల్లో తీసుకుని యూనియన్ ను మరింత పటిష్ట పరుస్తామన్నారు. కొన్ని మండలాల ప్రెస్ క్లబ్ లో సమన్వయ లోపంతో చిన్నచిన్న విబేధాలు ఉన్నాయని, జిల్లా నుండి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలోని జర్నలిస్టు కుటుంబ సభ్యులకోసం హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అందరు సహకరిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. నూతన సభ్యత్వాలు త్వరగా పూర్తి చేసుకుంటే భీమా కంపెనీతో మాట్లాడి ప్రతి సభ్యునికి భీమా వర్తింపజేయనున్నట్టు చెప్పారు. అలాగే గడువు ముగిసిన మండలాల ప్రెస్ క్లబ్ లకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఇతర యూనియన్ వారు మన యూనియన్ కు వస్తే వారికి సభ్యత్వం కల్పిస్తామన్నారు. అనంతరం ఎంఐఎం జిల్లా అధ్యక్షునిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లియాఖత్ అలీ మొహాసిన్ టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాడానికి సహకరించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకువెళ్లి సిఎం ద్వారా పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల్ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరి కృష్ణ, హైదర్ అలీ, అల్లే రాము, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కోరేపు రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మధు సుధన్, రాజేష్, రఘుపతి రెడ్డి, రాజిరెడ్డి, సాకేత, పవిత్ర, కాజా జమీర్ అలీ, శమ్ము గౌస్, సాజిద్, మనోజ్, నరేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతోనే గారడి

**- 6 గ్యారంటీల అమలుకై గ్రామ గ్రామాన నిలదీయాలి**

**-బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవిక మిషన్ గ్రామీణ్ అని పేరు పెడితే దానిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిరసన ర్యాలీలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునివ్వడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పిలుపునిచ్చారు. రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై నమ్మకం లేకనే గతంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించిందని తెలంగాణలో నిర్మిస్తున్న రెండు పడకల ఇళ్లకు ఇందిరమ్మ పేరు ఎందుకు పెట్టారని అసలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఇందిరమ్మకు ఏమి సంబంధమని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బస్టాండ్ లలో గ్రామ కూడల్లలో నిర్మించిన మరుగుదొడ్లను కూడా వదిలిపెట్టకుండా ఇందిరమ్మ రాజీవ్ గాంధీ పేర్లు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి బిజెపిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ప్రజాస్వామ్య బద్దంగా పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి మెజార్టీ ఎంపీల అభిప్రాయం మేరకు పథకం పేరు మార్చిందని విధివిధాలను మరింత మెరుగుపరిచిన విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఈ పథకం విషయంలో కేంద్రం రాష్ట్రాలపై ఎలాంటి బారం నెట్టడం లేదని పాత విధానాన్నే కఠినంగా అమలు చేస్తూ ప్రజలకు చెందాల్సిన డబ్బులకు జవాబుదారితనం మరియు పథకంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. ఉపాధి కూలీల పని దినాలు గతంలో 100 రోజులు ఉంటే ప్రస్తుతం 125 రోజులకు పెంచిందని ఉపాధి హామీ కూలీల వేతనాన్ని కూడా పెంచిందని ఇట్టి వేతనాలను నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, బెజ్జారపు లవన్ కుమార్, బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కన్వీనర్ మరిపల్లి సత్యం, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, సీనియర్ నాయకులు రాగిళ్ల సత్యనారాయణ, కస్తూరి సత్యం, కయితి శంకర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనకల నవీన్, రాపర్తి రాజు, ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, మండల అధ్యక్షులు కొలుముల రాజుపాల్, కుమ్మరి తిరుపతి, పంచరి విజయ్, ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, సిరికొండ రాజన్న, పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, గడ్డల లక్ష్మి ్మ, కదర్ల లావణ్య, భానుప్రియ, సోమలక్ష్మి ్మ, జున్ను సంతోష్, రాధా కిషన్ రావు, ధర్మేందర్, గోపి, ముద్దం

# విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో విద్యార్థులకు, యువకులకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నానని కరాటే మాస్టర్ సంకేండ్ల లక్ష్మీ ్మ నరసయ్య తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువకులు ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు మానసిక ఉల్లాసాన్ని పొందాలని, యువత పెడదారిన వెళ్లకుండా



ఒక మంచి మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## యువకుడికి ప్రాణం పోసిన వైద్య బృందం

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లాలో అత్యంత సంక్లిష్టమైన ప్రాణాపాయ స్థితి నుండి ఒక వ్యక్తిని కాపాడి విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేయడం ఆరోగ్య హాస్పిటల్ వైద్య బృందం యొక్క నైపుణ్యతను తెలియజేస్తుంది వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన గొల్లపల్లి అనిల్ అనే వ్యక్తి పైనుండి ప్రమాదవశాత్తు 2025 డిసెంబర్ 24నట్రాక్టర్ వెళ్లడంతో తీవ్రంగా గాయపడి రక్తనాళం చీలిపోవడం, పక్కటెముకలు విరగడం మూత్రపిండాలు ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి క్లిష్ట పరిస్థితుల్లో అతడిని జగిత్యాల పట్టణంలో గల ఆరోగ్య హాస్పిటల్లో చేర్పించగా. అప్పటికే అతడి బీపీ 60కి పడిపోగా, హీమోగ్లోబిన్ శాతం కూడా బాగా తగ్గి క్లిష్టమైన పరిస్థితుల్లో ఉండడంతో డాక్టర్ నవీన్, డాక్టర్ వీరేందర్, డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ సౌజన్య రెడ్డిలతో కూడిన వైద్య బృందం!!మూడు గంటల పాటు శ్రమించి శస్త్రచికిత్స నిర్వహించారు వారం రోజుల పాటు వెంటిలేటర్ మీద ఉంచి చికిత్స అందించిన తర్వాత, అనిల్ కోలుకోవడంతో శనివారం నాడు డిశ్చార్జ్ చేశారు. ఇలాంటి క్లిష్టమైన అరుదైన ఆపరేషన్ విజయవంతం అవడం జగిత్యాల జిల్లాలోనే మొదటిదని వైద్యులు పేర్కొన్నారు.

## ఘనంగా జగిత్యాల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సన్మానం

**-ఆశీర్వచనం అందించిన ఆలయ వ్యవస్థాపకులు**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను 108శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత ఆలయ ఫౌండర్ చెల్లం స్వరూప సత్తయ్య మర్యాదపూర్వకంగా ఆలయానికి ఆహ్వానించినారు. ఈ నేపథ్యంలో ఆలయం లో వేద బ్రాహ్మణుల చేత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులందరికి ఆ సంఘ బాధ్యులు శుభాకాంక్షలు తెలిపి, వేద బ్రాహ్మనులచే ఆశీర్వచనాలు, స్వామి వారి ప్రసాదాలు అందించి, ఆలయ ట్రస్టీ, చైర్పర్సన్ చెల్లం స్వరూప సత్తయ్యలు కండువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బొద్దున పల్లి మల్లేశం, కోశాధికారి బోయిని పల్లి శ్రీధర్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గడ్డం నారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, ఎల్ల క్రాంతి కుమార్, వాసం రఘు కుమార్, కట్కూరి సంతోష్ లు పాల్గొన్నారు.

# అడుగడుగున కవ్వంపల్లికి నీరాజనాలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ )ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియామకమైన అనంతరంతొలిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా శనివారం బెజ్జంకి క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బాణసంచా కాల్చారు. జేసీబీ సహాయంతో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు గజమాల వేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దళితుల ఉద్ధరణ కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ఇందిరా హయాం నుంచే కాంగ్రెస్ పార్టీ ఎస్సీల సంక్షేమానికి పాటుపడుతూ వస్తోందన్నారు. దళితులకు, పేదలకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్ మాత్రమే ఉందని ఆయన స్పష్టం చేశారు. అదే విధానాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ కొనసాగిస్తున్నారని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ అడవిని కట్టబెట్టడం ద్వారా ఎస్సీలకు, పార్టీకి మరింత సేవ చేసే అవకాశం లభించిందని,ఇందుకు పార్టీ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ,రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

**గుండ్లపల్లి క్రాస్ రోడ్డు లో...**

గన్నేరువరం మండలం గుండ్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద సత్యనారాయణకు ఘన స్వాగతం లభించింది ఈ సందర్భంగా జెసిబి సాయంతో ఆయనకు గజమాల వేశారు.ఈ స్వాగత కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రేణికుంటలో...**

తిమ్మాపూర్ మండలం రేణిగుంట టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఘన స్వాగతం పలికారు. జెసిబీ సాయంతో గజమాల వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే వాటి కార్యకర్తలు బాణసంచా కాల్చారు.

**ఎల్ఎండి కాలనీలో...**

ఎల్ఎండి కాలనీలో కవ్వం పల్లి సత్యనారాయణకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు,శాలువాలతో సత్కరించారు.బాణసంచా కాల్చి నృత్యాలు చేశారు.అలుగునూర్ లోఅలుగునూరు చౌరస్తాలో డాక్టర్ సత్యనారాయణకు పెద్ద ఎత్తున స్వాగతం లభించింది. పార్టీ శ్రేణులు గజమాలతో ఆయనను సత్కరించారు. బాణసంచా కాల్చారు. కవ్వంపల్లి జిందాబాద్ అంటూ పెద్ద





పెట్టున నినాదాలు చేశారు. అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి,శంకరపట్నం ఆర్తి అధ్యక్షుడు బసవయ్య గౌడ్,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, మోరపల్లి రమణారావు, గోవు మల్లారెడ్డి, కంది అశోక్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్ , మంచాల అంజయ్య, మల్లేశం, ప్రశాంత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, దంకేడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేష్, అశిక్ పాషా,తాళ్లపల్లి సంపత్ గౌడ్, రేమిడి శ్రీనివాసరెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, తిరుమల్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాసరెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, బండ మల్లేశం, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య,కొండ్ర సురేష్, మీస సత్యనారాయణ, మాడ తిరువతిరెడ్డి, గొల్లేన కొమరయ్య, రాజేష్, బుర్ర శ్రీధర్, శ్రీకాంత్, కనకం కుమార్, అశోక్, రాకేశ్, వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ మానేరు కాలువ నీళ్ల విడుదల ఎప్పుడు ?

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలంలో కొన్ని గ్రామాలకు మాత్రమే మిడ్ మానేరు కాలువ ద్వారా సాగునీరు అందుతుంది. ఇతర గ్రామాలకు మాత్రం శాపంగానే మారింది. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత మండలం లోని ఇతర గ్రామాలకు సాగు నీరు అందుతుందని అధికారులు, ప్రజా ప్రతినిధులు చెబుతున్న మాట. అయితే ప్రతీ సీజన్ లో విడుదల చేసే మిడ్ మానేరు కాలువ నీరు ఇప్పటి వరకు విడుదల జాప్యంపై రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే సీజన్ ఆరంభం అయినప్పటికీ నీరు మాత్రం విడుదల కాకపోవటం పై నిరక్ష్యంల్లి ఎవరిదీ అని రైతులు ప్రశ్నిస్తున్నారు. మొన్నటి భారీ వర్షాలకు మిడ్ మానేరు కాలువ కట్ట పీచుపల్లి, రేకొండ గ్రామాల పరిధిలో తెగిపోయి రోజులు గడస్తున్నా దానికి మారామ్మత్తులు చేయకపోవడం దౌర్భాగ్యం అని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా మిడ్ మానేరు కాలువ తెగిన కట్ట వెంటనే మరమ్మత్తు చేసి కాలువ నీళ్ల విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. తెగిన కాలువ కట్ట ఎత్తు కూడా పెంచాలని పీచుపల్లి రైతులు ఆరోపిస్తున్నట్లు సమాచారం.



## చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా జ్యోతి కి తిమ్మాపూర్ లో ఘన స్వాగతం..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోఈ నెల 8న ప్రారంభమైన క్రీడా జ్యోతి ర్యాలీ 10తేదీన తిమ్మాపూర్ కి రాగా తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, ఎంఈవో శ్రీనివాస్ తో పాటు సర్పంచ్ పొన్నాల సంపత్, ఫిజికల్ డైరెక్టర్లు, డిఫెన్స్ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు తిమ్మాపూర్ క్రాస్ రోడ్డు వద్ద స్వాగతం పలికారు. అధికారులు క్రీడాజ్యోతిని చేత బట్టి రాజీవ్ రహదారిపై పరుగులు తీశారు. క్రీడా కారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడా జ్యోతిని జిల్లాలోని అన్ని మండలాల్లోకి తీసుకొస్తున్నదని అధికారులు తెలిపారు. ఈ నెల 17 నుండి క్రీడలు ప్రారంభం అవుతాయని, 44 క్రీడలు ఉన్నాయని, ఇందులో పాల్గొనే క్రీడాకారులు ఆన్లైన్ లో పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. గ్రామీణ, మండల, నియోజక వర్గం, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# కరీంనగర్ వార్త

## బిఆర్ఎస్ లో చేరిన మాజీ కౌన్సిలర్ భీమగోని సురేష్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మున్సిపాలిటీ లోని 30వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ భీమగోని సురేష్ శనివారం బిఆర్ఎస్ లో చేరారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సురేష్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో చాలా మంది ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని అన్నారు. బిజెపి సైతం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోలేదని, అందుకే బిజెపి పై సైతం కోపంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ కోసం పోరాడేది గులాబీ పార్టీ అని ప్రజలు గ్రహించారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గట్టిగా అండగా నిలుస్తారని అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని కొనసాగించిన విషయం అందరికి తెలిసిందేనని, అదే విధంగా రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా హుజురాబాద్ నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై నమ్మకంతో తిరిగి పార్టీలో చేరానని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, బిఆర్ఎస్ నాయకులు దిల్ శ్రీనివాస్, ప్రభావతి రెడ్డి, రాజ్ కుమార్, భూసారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**-- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే...**

జమ్మికుంట పట్టణంలో ఇటీవల మరణించిన మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మరణించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోని వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## శివాలయంలో బిజెపి నాయకులప్రత్యేక పూజలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడ శివాలయంలో శనివారం బిజెపి నాయకులు శివునికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమనాథ్ మందిరం పై గజినీ మహమ్మద్ 1026 సంవత్సరంలో దాడి చేయడం జరిగిందని, విశ్వాసం, నాగరికతకు సంబంధించిన గొప్ప చిహ్నం పై అనాగరిక దండయాత్ర జరిగి 2026 సంవత్సరంకు 1000 సంవత్సరాలు పూర్తయిందన్నారు. సోమనాథ మందిరం 1000 సంవత్సరాల సహనాన్ని, పునర్జీవనాన్ని నిరంతరం నిలబడ్డానికి గుర్తుగా మనం సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, శశిధర్, రాజశేకర్, రమేష్, సంజీవ రెడ్డి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చీరల పంపిణీ..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని అందజేసిన చీరలను గ్రామ సర్పంచ్ ఎలకల శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం, మహిళలు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన వొడితల ప్రణవ్ బాబు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మ్యాక సమ్మయ్య, మారం సుగుణమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను శనివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల



ప్రణవ్ బాబు పరామర్శించి, కోర్కల్ గ్రామంలో మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి అమ్మ కర్ర అమృతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రణవ్ వెంట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, సర్పంచులు జడల శ్రీకాంత్, దూడపాక రాజు, మాజీ సర్పంచులు పంజాల సతీష్, మ్యాక వీరయ్య, మేకల ఎల్లారెడ్డి, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కోతులను పట్టడానికి వినూత్న ప్రయత్నం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో కోతుల నివారణకు పాలకవర్గం ఒక అడుగు ముందుకు వేసింది. గ్రామంలో మొత్తం 2,495 మంది ఓటర్లు



ఉండగా, సర్పంచ్ చొప్పరి సారమ్మ - సారయ్య నాయకత్వంలోని 10 మంది వార్డు సభ్యులు ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సుమారు రూ. 30,000 వెచ్చించి ఒక కొండెంగను గ్రామానికి తీసుకువచ్చారు. సర్పంచ్, వార్డు సభ్యులు స్వయంగా గ్రామంలోని వీధివీధినా ఈ కొండెంగను తిప్పుతూ కోతులను తరిమికొడుతున్నారు. కొండెంగను చూడగానే కోతులు గ్రామం విడిచి పారిపోతున్నాయని, తద్వారా తమ హామీని నెరవేరుస్తున్నామని పాలకవర్గం సంతోషం వ్యక్తం చేస్తోంది.

# హుజురాబాద్ కు చేరిన సిఎం కప్ క్రీడాజ్యోతి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

సిఎం కప్ క్రీడాజ్యోతి శనివారం హుజురాబాద్ పట్టణానికి చేరింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడలను విజయవంతం చేయడానికి క్రీడా జ్యోతిని కరీంనగర్ నుండి హుజురాబాద్ కు తీసుకొని రాగా సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ హుజురాబాద్ ప్రాంత క్రీడాకారులు స్వాగతం పలికి పట్టణ వీధుల గుండా జమ్మికుంటకు పంపించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, టిజిపేట గౌరవ అధ్యక్షులు సొల్లు సారయ్య, ఎస్జిఎఫ్ హుజురాబాద్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, కే. రేణుక, పత్తి రాజు, రాజ్ కుమార్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



# 31 లోగా గ్యాస్ ఈ కేవైసీ చేసుకోవాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

గృహోపకర వంట గ్యాస్ వినియోగదారులు ఈనెల 31వ తేదిలోగా బయోమెట్రిక్ ఆధార్ ప్రామాణికణ(ఈ కేవైసీ) చేసుకోవాలని హుజురాబాద్



అంబుజా గ్యాస్ ఏజెన్సీ అధినేత, తెలంగాణ వంట గ్యాస్ డీలర్ల అధికార ప్రతినిధి పివి మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ పిఎం ఉజ్వల యోజన వినియోగదారులతో సహా ప్రభుత్వ రంగ సంస్థలు అందించే ఐఒసిఎల్/ బిపిసిఎల్/ హెచ్పీసిఎల్ వంట గ్యాస్ వాడకందారులు బయోమెట్రిక్ ఆధార్ ప్రమాణీకరణ చేసుకోవాలని అన్నారు. మొదట డిసెంబర్ 31కి చివరి రోజు అని ప్రకటించినప్పటికి, అయితే ఎక్కవ సంఖ్యలో ఈ కేవైసి చేసుకోనందున మరొక అవకాశాన్ని కస్టమర్లకు ఇస్తూ జనవరి 31 వరకు అడుగు పొడగించారని అన్నారు.

స్వయంగా ఈ కేవైసి చేసుకునే వారు ఆయిల్ కంపనీ ఐఒసిఎల్/ బిపిసిఎల్/ హెచ్పీసిఎల్ మొబైల్ ఆప్ ద్వారా ఈ కేవైసి చేసుకోవచ్చుని ఆయన తెలిపారు. ఓఎంసి, యుఐడిఏఐ యొక్క ఆధార్ ముఖ గుర్తింపు ఆప్ డౌన్ లోడ్ చేసుకోవడానికి ప్రత్యేకంగా ఇచ్చిన క్యూఆర్ కోడ్ పొందుపరిచారని, దానిని స్కాన్ చేసుకోవచ్చని, వెబ్ సైట్ సందర్శించి సదుపాయం పొందవచ్చున్నారు. గ్యాస్ కనెక్షన్లు పొందిన ఏజెన్సీలో కానీ యల్.పి.జి డెలివరీ బాయ్ ద్వారా ఈ కేవైసి చేసుకోవడాని అవకాశం వుందని ఆయన తెలిపారు. ఈ కేవైసి చేయకపోతే గ్యాస్ రాయితీలు ఆగడమే కాక కనెక్షన్లు రద్దయ్యే అవకాశం ఉందని, ఇది సాధారణ కస్టమర్లకు కూడా వర్తిస్తుందని తెలిపారు.

# చెల్పూర్ గ్రామపంచాయతీకి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్ ప్రధానం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామపంచాయతీకి కీ.శే. అనుమాస బుచ్చమ్మ, కీ.శే. అనుమాస వీరయ్యల పవిత్ర జ్ఞాపకార్థంగా బాడీ ఫ్రీజర్‌ను ప్రదానం చేస్తూ రిటైర్డ్ ఉపాధ్యాయుడు, సీనియర్ పాత్రికేయుడు అనుమాస రాజేందర్ మానవత్వం, మమకారం, సేవా భావానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలు ఎప్పటికీ జీవించాలనే సంకల్పంతో, తమ ఊరి ప్రజల కష్టాల్లో అండగా నిలవాలనే హృదయపూర్వక ఆలోచనతో ఆయన ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ఈ ఘటన ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకేలా నిలిచింది. గ్రామస్థులకు కొంతైనా ఉపశమనం కలిగించాలని భావించి,




సుమారు రూ. 82 వేల విలువగల బాడీ ఫ్రీజర్‌ను స్వయంగా కొనుగోలు చేసి చెల్పూర్ గ్రామపంచాయతీకి అందజేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరగగా అనుమాస రాజేందర్ మాట్లాడుతూ నా తల్లిదండ్రులు మాకు నేర్పిన గొప్ప పాఠం సేవ అని, వారి జ్ఞాపకార్థంగా గ్రామానికి ఉపయోగపడే పని చేయాలనుకున్నానని అన్నారు. ఎవరి ఇంట్లోనైనా అపాయం వచ్చినప్పుడు ఈ ఫ్రీజర్ కొంతైనా ఉపశమనం ఇస్తే అదే నా తల్లిదండ్రులకు నిజమైన నివాళి అని భావోద్వేగంతో అన్నారు. గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ అనుమాస రాజేందర్ చేసిన ఈ సేవ కేవలం విరాళం కాదని, అది ఒక కుటుంబం హృదయపూర్వకంగా గ్రామానికి ఇచ్చిన వరమని అన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను ప్రజల సేవలో నిలిపివేయడం గొప్ప మనసుకు నిదర్శనమని కొనియాడారు. గ్రామపంచాయతీ తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టుగా సమాజానికి సేవ చేస్తూనే, వ్యక్తిగతంగా కూడా గ్రామ ప్రజల కోసం ముందుకు రావడం అరుదైన విషయం అని ప్రశంసించారు.

# హుజూరాబాద్ వార్త



# సమ్మక్క - సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో రాబోయే సమ్మక్క - సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత ఏర్పాట్ల పై హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తో కలిసి వన దేవతలను



తీసుకెళ్ళు మార్గాన్ని శనివారం సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రాకపోకలు, పార్కింగ్ సౌకర్యాలు, శాంతి భద్రతలు, అత్యవసర సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జాతర సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భక్తులు పోలీసు శాఖకు సహకరించి, ఎవరిని రెచ్చగొట్టే మాటలు మాట్లాడకుండా, శాంతియుతంగా జాతరను నిర్వహించి విజయవంతం చేయాలని ఏసిపి విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

## -- ఎంవిఐ కంచి వేణు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు భద్రతే ముఖ్యమని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ బ్లాక్ స్పాట్ తనిఖీ గుర్తింపు ప్రమాదాలు జరిగే ప్రాంతాలు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల వంటి ప్రధాన మార్గాల్లో హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు నేతృత్వంలో రోడ్లు భవనాలు అసిస్టెంట్ ఇంజనీర్ గుండెకారి కళ్యాణ్, హుజురాబాద్ పట్టణ ఎస్ఐ రాధా కిషన్ బ్లాక్ స్పాట్ తనిఖీ గుర్తింపు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్ స్పాట్ అనేది సుమారు 500 మీటర్ల పొడవున్న జాతీయ రహదారి ప్రాంతం అని, ఇక్కడ గత మూడు క్యాలెండర్ సంవత్సరాలలో కనీసం 5 ప్రమాదాలు సంభవించి ఉంటాయని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్)గా గుర్తించిన వ్యక్తిగత వాహనాలతో పాటు, రవాణా వాహనాలను నిత్యం పరిమితికి మించి సరుకు లేదా ఇతర వస్తువులు రవాణా జాగ్రత్తగా ఉండాలని, అధిక వేగం, రాంగ్ రూట్‌లో వాహనాలను నడపడం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. వాహనదారుల జాగ్రత్తే ప్రమాదాల నివారణకు ప్రధాన చర్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీపీసీ రామగుండంలో హిందీ వర్క్‌షాప్



**రెండు సెషన్లలో నిర్వహమీడియా, ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన**

గోదావరిఖని, ప్రభాతవార్త:

విశ్వ హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీపీసీ రామగుండంలో హిందీ వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను రెండు విడతలుగా నిర్వహించగా, కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ అధికార భాషా విభాగం కన్సల్టెంట్ శ్రీ కేవల్ కృష్ణన్ ముఖ్య వనరుల వ్యక్తిగా పాల్గొన్నారు. ఆయన గతంలో నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ)లో శాస్త్రవేత్తగా సేవలందించారు. మొదటి సెషన్‌ను స్థానిక జర్నలిస్టుల కోసం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా రంగంలో హిందీ భాష ప్రాధాన్యం, సమర్థవంతమైన వినియోగంపై శ్రీ కేవల్ కృష్ణన్ విశదంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ రామగుండం హెచ్ఆర్ విభాగాధిపతి శ్రీ బిజోయ్ కుమార్ సిక్దార్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రెండో సెషన్‌ను ఎన్టీపీసీ రామగుండం ఉద్యోగుల కోసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) శ్రీ చందన్ కుమార్ సమంతా గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధికారిక పనులు, సాంకేతిక వ్యవహారాల్లో హిందీ భాషను ప్రాయోగికంగా ఎలా వినియోగించాలనే అంశాలపై వనరుల వ్యక్తి మార్గనిర్దేశం చేశారు. ఎన్టీపీసీ రామగుండంలో అధికార భాష అయిన హిందీ వినియోగాన్ని మరింత విస్తరించేందుకు ఈ వర్క్‌షాప్ ఉపయుక్తంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## స్వతంత్రం పోరాటం నుంచి నేటి ప్రతి పోరాటం వరకు కమ్యూనిస్ట్ పార్టీ పాత్ర ప్రధానం

**-18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి**

**-సిపిఐ మాజీ ఎమ్మెల్యే, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




భారతదేశంలో జరిగే అనేక పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకత్వం వహించిందని, నాటి స్వతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రతి పోరాటంలో సిపిఐ పాత్ర ప్రధానంగా ఉందని సిపిఐ మాజీ ఎమ్మెల్యే, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నేతృత్వంలో పెద్దపల్లి కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి ఎర్రజెండాలతో వందలాదిమంది సిపిఐ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిరి ఫంక్షన్ హాల్లో సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ మాజీ ఎమ్మెల్యే, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మూడోసారి గెలిచిన బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిరాంజీ అనే పేరుతో చట్టం చేసి, గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చే పరిస్థితి ఉంటే నేడు దాన్ని 60 శాతానికి కుదించి మిగతా 40 శాతం రాష్ట్రమే భరించుకునే విధంగా చట్టాన్ని చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలు ఉంటే నాలుగు కోట్లుగా విభజించి దుర్మార్గపు పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆపరేషన్ కగారి పేరిట దుర్మార్గంగా నక్సల్స్‌ను ఎన్కౌంటర్ చేస్తూ ఆదివాసీలను సైతం అతి క్రూరంగా చంపుతూ ఫలానా డేట్ వరకు దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని అనంతరం అర్బన్ నక్సల్స్ అంతం కూడా చేస్తామని బహిరంగంగా ప్రకటించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసినట్లు అంటూ దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ ఎల్ఐసి లాంటి సంస్థల నిధులను కార్పొరేట్లకు దారతత్వం చేసి దుర్మార్గపు పాలన చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీకి గత వైభవం తీసుకురావడానికి సిపిఐ శతాబ్ది ఉత్సవాల వేదికగా జిల్లాలో ఘనంగా ఏర్పాటు చేయడంతో పాటు రేపు 18న ఖమ్మంలో జరిగే సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య ,కడారి సునీల్, మడ్డి ఎల్లయ్య, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూసాల రమేష్, బాలసాని లెనిన్, రేణిగుంట్ల ప్రీతం, ఆరేపల్లి మానస్, కల్లేపల్లి నవీన్, కన్నం లక్ష్మీనారాయణ, మాటేటి శంకర్, శనిగరపు చంద్రశేఖర్, రాజారత్నం, ఆసాల రమ వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చైనా మంజ కొనుగోలు, అమ్మకం చట్టరీత్యాన్ని నేరం**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ దృష్ట విద్యార్థులు, పిల్లలు పెద్ద ఎత్తున గాలిపటాల వినియోగం జరుగుతుందని ప్రతి ఒక్కరు చైనా మంజ పతంగుల అమ్మకం కొనుగోలు చేయడం నేరమని సూచించారు. ఎవరైనా అమ్మితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చైనా మంజకం అమ్మకం వలన అనేక ప్రాణ నష్టాలు, ప్రమాదాలు జరుగుతున్నాయని దానికి దూరంగా ఉండాలని సూచించారు. పండగదృష్ట ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలని సీసీ కెమెరాలు తమ ఇళ్లల్లో పెట్టుకోవాలని సూచించారు. గ్రామాలు పట్టణాలలో అనుమానంగా తిరిగే వ్యక్తులపై పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## గాయత్రిలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గంగిరెద్దు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని చిన్నారులు గోదాదేవి, ఆండాళ్ అమ్మ, వెంకటేశ్వర స్వామి వేషధారణలో పాల్గొని ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. వెంకటేశ్వర స్వామి వేషధారణ, గోదాదేవిఆండాళ్ అమ్మల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు సంక్రాంతి పాటలకు చక్కని నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. పిల్లలకు భోగిపళ్ళు పోసి, సూర్య భగవానుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల ౘైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## శ్రీవాణిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



శ్రీవాణి జూనియర్ డిగ్రీ, పీజీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని పట్టణంలోని విద్యార్థులు వివిధ రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ చేతుల మీదుగా భోగిమంటల తో కార్యక్రమం చేపట్టగా భోగిమంటల చుట్టూ విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. రేకులపల్లి సుష్మ గారు మాట్లాడుతూ పండుగ సందర్భంగా మనం రైతులను గౌరవించుకోవాలన్నారు. తల్లిదండ్రులకు విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి , భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఆకర్షణీయమైన ముగ్గులు వేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక , కళాశాల ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిసెంట్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో ఉన్న క్రీసెంట్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల్లా ఆయాజ్, సీఈవో తహబిలాల్, ఎం.డీ జమీర్, ఇప్పల పల్లి సర్పంచ్ జిన్నా రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ గోలు సుధాకర్ అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కొత్తకు నిదర్శనంగా రైతులు కష్టపడి పండించిన పంట ఇంటికి రావడం వల్ల సంతోషంతో ఈ పండుగను జరుపుకుంటారని వారన్నారు. పిల్లలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా వేషధారణఅందరినిఆకట్టుకున్నారు. అందరూ సాంప్రదాయాలు సంస్కృతులకు అనుగుణంగా నైతిక విలువలతో జీవించాలని పిల్లలకు మార్గదర్శకాన్ని చేశారు. తదనంతరం అతిథుల సన్మానం , ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. గెలుపొందిన వారిలో ప్రథమ బహుమతి డి. సౌందర్య2000 ద్వితీయ బహుమతి టి. స్రవంతి శ్రీరాంపూర్ 1500తృతీయ బహుమతి ఇ. భాగ్య లక్ష్మి 1000, మూడు ప్రోత్సాహక బహుమతులు బి. శ్రావణి, కె. శిరీష, నిహారిక మరియు విద్యార్థుల విభాగలో ఆరుగురు విద్యార్థిని, విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాఫర్, వైస్ ప్రిన్సిపల్ షరీఫ్, ఫర్జానా, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీసులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లు శనివారం పట్టణంలోని 15 వార్డులో గల పలు కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీలపై ప్రజావేదిక

మల్యాల /ప్రభాతవార్త




మల్యాల మండలంలోని 19 గ్రామాలలో 2024!!25 ఆర్థిక సంవత్సరంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి గ్రామాల వారిగా సామాజిక తనిఖీ లు చేపట్టిన అనంతరం తనిఖీల కు సంబంధించిన నివేదికలపై శనివారం మల్యాల లోని రైతు వేదికలో మండల స్థాయి ఈజీఎస్ ప్రజా వేదిక నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామాల వారీగా చేపట్టిన మొత్తం మెటీరియల్ విలువ రూ,4988085 కాగా కూలీల వేతన విలువ రూ,56288329 అయినట్లు పేర్కొన్నారు, కాగా పలువురి ఫీల్డ్ సిబ్బంది వద్ద రూ, 12004అవకతవకలు జరిగినట్లు గుర్తించగా, వాటి రికవరీ ఆదేశించారు, కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రఘునరన్, అడిషనల్ డి ఆర్ డి ఓ మదన్ మోహన్ ఎంపీడీవో స్వాతి ,ఎం పి ఓ ఆమని, ఏపీ ఓ శ్రీనివాస్, ఈసీ మనోజ్, టెక్నికల్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు

## భీమారం యువతకు క్రీడా ప్రోత్సాహం క్రికెట్ బ్యాట్ల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త :




భీమారం మండల కేంద్రంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రికెట్ బ్యాట్ల పంపిణీ చేశారు. మండలం లోని మన్నెగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేలు నరేష్ సహకారంతో కొనుగోలు చేసిన క్రికెట్ బ్యాట్లను, మన్నెగూడెం ఉపసర్పంచ్ తేలు రాజేందర్ చేతుల మీదుగా భీమారం యువకులకు పంపిణీ చేశారు. యువత అభివృద్ధికి, క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు స్వచ్ఛందంగా సహకరించిన మన్నెగూడెం మాజీ సర్పంచ్ తేలు నరేష్ భీమారం గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు యువతకు మంచి ప్రేరణగా నిలుస్తాయని నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం సర్పంచ్ చెక్కపల్లి స్వాతి – సంజీవ్, ఉపసర్పంచ్ దామెర పరమేశ్వర్, ఉమ్మడి రవి, తేలు అంజయ్య, తేలు రాజ్‌కుమార్, ఉమ్మడి అంజయ్య, వార్డ్ సభ్యులు నాగరాజు, సాయి, విజయ్, సతీష్, స్వామిరెడ్డి, శంకర్, రాకేష్, రాజేష్, సాయిరాం, నరేష్, రిజ్వన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం ఇటీవల మరణించారు. శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ వారి నివాసానికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్యపడొద్దని, అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## గూడూర్‌లో నేడు మహా రక్తదాన శిబిరం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ఆదివారం పాత హైస్కూల్ ఆవరణలో గ్రామ ఉద్యోగులు, యువత ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని, రక్తదానం చేయడం ద్వారా ఒక నిండు జీవితాన్ని కాపాడవచ్చు అని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో గూడూరు గ్రామ ఉద్యోగులు, యువత మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను పాల్గొనాలని కోరారు.

## బాలపెల్లిలో ప్రజాసేవకు కృషి చేస్తున్న గుంటి కుటుంబం - నాయకత్వ బాధ్యతలు సద్వినియోగం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ బాలపెల్లి గ్రామం రాజకీయ రంగంలో ఒక గొప్ప ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామ అభివృద్ధికి చొరవ తీసుకుంటూ, ప్రజల మద్దతుతో నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న గుంటి కుటుంబం ఈ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంది. గతంలో ఎస్సారెస్పీ డి53 కెనాల్ చైర్మన్‌గా గుంటి బక్కయ్య బాధ్యతలు నిర్వహించి, గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. ఆ తరువాత గుంటి గంగారం ఉప సర్పంచ్‌గా, ఆపై సర్పంచ్‌గా సేవలందించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, మౌలిక సదుపాయాల పరంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. ఇప్పుడు అదే కుటుంబానికి చెందిన రెడ్డి రత్నా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టగా, గుంటి రవి ఉప సర్పంచ్‌గా పని చేస్తున్నారు. ఈ తాజా నాయకత్వంలో కూడా గ్రామ అభివృద్ధికి వేగం పెరిగింది. రోడ్లు, డ్రైనేజ్, స్ట్రీట్ లైటింగ్, తాగునీటి సదుపాయాలు వంటి సమస్యలపై స్పందనతో, ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు గ్రామంలో మహిళా సంక్షేమ కార్యక్రమాలకు ముందుండే ఏడవ వార్డు గుంటి మల్లేశ్వరి, కుటుంబానికి రాజకీయంగా కీలక మద్దతుగా నిలుస్తున్నారు. సమైక్యంగా పని చేస్తున్న ఈ కుటుంబం, గతంలోలా ఇప్పటికీ ప్రజలతో మమేకమై, అందుబాటులో ఉంటూ, ప్రతి చిన్న సమస్యపై స్పందిస్తూ ముందుకు సాగుతోంది. గ్రామ అభివృద్ధికి రాజకీయపరమైన అనుభవాన్ని, ప్రజల మద్దతును కలిపి సామాజిక సదుపాయాలను మెరుగుపరచేందుకు నిత్యం కృషి చేస్తోంది. ఈ విధంగా గుంటి కుటుంబం లో తరం తరంగా వస్తున్న ప్రజా నాయకత్వం, గ్రామానికి ఒక ఆశాజ్యోతి లాగా మారింది. ప్రజాసేవే ధ్యేయంగా పని చేస్తున్న ఈ కుటుంబం, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని గ్రామస్థులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన టిపిసిసి నిజామాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ నిజామాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్ శనివారం హైదరాబాదులో కలిసి మున్సిపల్ ఎన్నికలపై చర్చించుకున్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో జగిత్యాల మున్సిపాలిటీలో సీనియర్లకే కౌన్సిలర్ టికెట్లు ఇవ్వాలని తెలిపినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పలు విషయాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.

## జూపిటర్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం జుపిటర్ హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అందె కుమారస్వామి మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో సంక్రాంతి ఒక ముఖ్యమైన పండుగ అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయంలో సంక్రాంతి పండుగ జరుపుకుంటామని ఈరోజు ఇళ్ల ముందు కల్లాపి జల్లి గొబ్బెమ్మలతో వాకిళ్లు అలంకరించి హరిదాసుల, గంగిరెద్దుల విన్యాసాలతో పండుగ సంతరించుకొంటుదని, అనంతరం విద్యార్థులు భోగిమంటలు వేసి రకరకాల ముగ్గులు వేసి పాఠశాలలో సంక్రాంతి శోభను నింపారు. విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## ప్రజలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

రామడుగు ప్రభాతవార్త,




గ్రామీణ ప్రాంత ప్రజలు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సర్పంచి గునుకొండ శైలజఅశోక్ కుమార్, డాక్టర్ జి రాజశేఖర్ అన్నారు. మండలంలోని షానగర్ గ్రామపంచాయతీ లో ఆర్ జి ఆస్పత్రి కరీంనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడారు. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే మొదటి దశలోనే గుర్తించి చికిత్స చేయించుకుని నయం చేయించుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలపై నిరక్ష ్యంల్ల వహించడం చేయకూడదన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంతో ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ .రాజశేఖర్ డాక్టర్ .హరిత డాక్టర్ అవినాష్ ,ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, గునుకొండ అశోక్ కుమార్, మేనేజింగ్ పార్ట్నర్స్ ఎడవెల్లి రమేష్, వీరాచారి బండ సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో 25 మంది విజేతలుగా నిలిచిన విద్యార్థులకు తరగతివారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కన్సోలేషన్ బహుమతులు స్థానిక అంగన్వాడీ టీచర్ బొడ్ల సరోజన వారి అత్తమ్మ బొడ్ల శ్రీలక్ష్మి ్మ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రుద్ర రవీందర్ మాట్లాడుతూ ముందస్తు ముగ్గుల పోటీలలో విద్యార్థులు చిన్నపిల్లలు అయినప్పటికీ చాలా చూడ చక్కని ముగ్గులు, రంగవల్లులు వేశారని రానున్న తరాలకు ఎంతో స్ఫూర్తినిస్తాయని అన్నారు. విద్యార్థులు పతంగులు ఎగురవేస్తూ రంగవల్లులు తీర్చిదిద్ది ఆనందం తో కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శంకరయ్య , విజయలక్ష్మి ్మ మేడం, సాయన్న, కనకయ్య , విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం కొండగట్టు దిగువ ప్రాంతంలో నవంబర్ 29న రాత్రి జరిగిన భారీ అగ్ని ప్రమాదం లో బొమ్మలు అమ్ముకునే చిరు వ్యాపారుల దుకాణాలు బూడిద కాగా, సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధితులకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకొని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అతి తక్కువ సమయంలోనే సీఎం సంక్షేమ నిధి నుండి నష్టపరిహార్ర నిధులు మంజూరు చేయించి, చెక్కులను అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శనివారం అగ్ని ప్రమాద బాధితులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటం కు పాలాభిషేకం నిర్వహించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాసగౌడ్, మ్యాక లక్ష్మణ్ , ముత్యం శంకర్ గౌడ్ , సంతప్రకాష్ రెడ్డి, బాలే శ్రీనివాస్ పాల్గొన్నారు

# వేములవాడ ముస్సిపల్‌పై బిజెపి జెండా ఎగరేస్తాం

**- గతంలో చేసిన అభివృద్ధి చూసి బిజెపికి ఓటేయ్యండి**

**- కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్‌పై బిజెపి జెండా ఎగురేస్తామని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. వేములవాడలోని బిజెపి కార్యాలయంలో శనివారం మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే అభివృద్ధి అనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి మాటలు మాట్లాడే వాళ్ల పట్ల ప్రజలు ఆలోచించాలన్నారు. 20 సంవత్సరాలుగా బిజెపికి ప్రజలు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. 2014లో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం బిజెపి మూడు మున్సిపాలిటీలను గెలవగా అందులో వేములవాడ మున్సిపల్ కైవసం చేసుకున్నామని గర్వంగా చెప్పారు. గత ఎంపి ఎన్నికల్లో 2లక్షల మెజారిటీ కేవలం వేములవాడ నియోజకవర్గం నుంచి వచ్చిందన్నారు. బిజెపికి మున్సిపల్‌లో అవకాశం ఇస్తే గతంల సర్పంచ్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా ఎలాంటి అభివృద్ధి చేశామో అంతకు రెట్టింపు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో స్వజలాధార బావి ఏర్పాటు చేసి ఆకాష్ గంగ ద్వారా పట్టణ ప్రజలకు నీరందించామన్నారు. ఇప్పటికీ ఆకాశ గంగా ద్వారానే పట్టణ ప్రజలకు నీటి సరఫరా జరుగుతుందన్నారు. బండి సంజయ్ నాయకత్వంలో కుల సంఘాలకు, ప్రభుత్వ ఆ సుపత్రిలో పరికరాలను అందజేశా మన్నారు. అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ అరాచకాలు చేస్తే ఊరుకోబోమన్నారు. రాజన్న ఆలయంలో శానిటేషన్ పూర్తిగాలోపిం చిందన్నారు. భక్తుల విషయంలో అధికారులు పూర్తిగా విఫలమ య్యారని మండిపడ్డారు. కాంగ్రెస్ దగ్గర అభివృద్ధి చేసే సత్తా లేదని విమర్శించారు. బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపి, వికాస్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్ తదితరులున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు.వేములవాడ పద్మశాలి సంఘంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ.. దివ్యక్షేత్రమైన రాజన్న గుడి దర్శనాలు నిలిపివేసి రెండు నెలలు గడుస్తున్నా ఎలాంటి అభివృద్ధి లేదని, కేవలం కూల్చివేతలతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. శివరాత్రి లోపు భక్తులకు రాజన్న దర్శనం కల్పించాలని డిమాండ్ చేస్తూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టి వేములవాడ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ గంగాడి మోహన్ రెడ్డి నాయకులు ప్రతాప



రామకృష్ణ,కుమ్మరి శంకర్, సిరికొండ శ్రీనివాస్,చెన్నమనేని వికాస్, సంటి మహేష్, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, గడ్డమీద శీను తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**– 40 మందికి సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ**



**వేములవాడ, ప్రభాతవార్త:** సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో 40 మందికి మంజూరైన 14లక్షల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ద్వారా 10 సంవత్సరాల్లో 400 కోటుల పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స చేయించుకున్న వారికి సిఎం సహాయ నిధి ద్వారా, ఎల్ఓసి ద్వారా ఇప్పటి వరకు 20కోట్ల పైచిలుకు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.

# నిత్య అన్నదాన సత్రాన్ని సందర్శించిన ఈఓ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం స్వామివారి నిత్య అన్నదాన సత్రాన్ని ఆలయయ ఈఓ రమాదేవి శనివారం సందర్శించారు. అన్నదాన సత్రానికి వచ్చే భక్తులకు అందిస్తున్న భోజనం నాణ్యత,రుచి, పరిశుభ్రతపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, కూరగాయల శ్రీనివాస్‌తోపాటు ఆలయ ఉద్యోగులున్నారు.

# దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో వెలిసిన గ్రామ దేవత దుబ్బ రాజన్న స్వామివారి జాతర పోస్టర్‌ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 17, 18 తేదీలలో భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్న జాతర సందర్భంగా గ్రామస్తులు, జాతర కమిటీ ఆధ్వర్యంలో ఈ పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఈఓ రమాదేవి మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులతో జాతర సంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జాతర కమిటీ సభ్యులు, భక్తులున్నారు.

# రూ. కోటి నిధులతో అభివృద్ధి పనులు

**-తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి**

**-హర్షం వ్యక్తం తండావాసులు**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;

తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలంలోని హనుమాన్ తండా నుండి భూక్య రెడ్డి తండా వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ట్రైబల్ వెల్ఫేర్ నిధుల నుండి రూ. కోటి నిధులు మంజూరైనట్టు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని గిరిజన తండాలకు రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కోరగా నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తండాల్లో రోడ్ల నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యం మెరుగుపడి విద్య,వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. తండాల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ లకు గిరిజన తండాల సర్పంచులు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వేములవాడ వార్త



# వేములవాడ న్యాయవాదులు,కోర్టు సిబ్బందికి క్రికెట్ పోటీలు

**-ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్ లకు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆదేశానుసారం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జే మనోహర్ నేతృత్వంలో శనివారం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ పోటీలను వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబులు ఒక జట్టుగా, న్యాయవాదులు ఒక జట్టుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. ఎంతో రసవత్తరంగా సాగిన క్రికెట్ ఆటను సీనియర్ సివిల్ జడ్జి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు వీక్షించారు. క్రీడాకారులకు సీనియర్ సివిల్ జడ్జి టీషర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, తోపాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

# 17, 18 తేదీల్లో నాగయపల్లిలో దుబ్బ రాజన్న జాతర

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:

నాగయపల్లి గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ దుబ్బ రాజన్న స్వామి జాతర ఉత్సవాలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 17, 18 తేదీలలో వైభవంగా నిర్వహించనున్న జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రమాదేవి శనివారం ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆశీస్సులతో జాతరను సంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు ఆమె సూచించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని గ్రామ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# బావుసాయిపేటలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**-బహుమతులను అందజేసిన సర్పంచ్ యాస్మిన్ పాషా**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;

మండలం బావుసాయిపేట గ్రామంలో సర్పంచ్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలందరూ ముగ్గుల పోటీల్లో పాల్గొని వాడవాడలలో రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలతో ముగ్గులు వేయడంతో పండగ వాతావరణం నెలకొంది. పల్లె వాతావరణంలో తుతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన పుల్లూరి మమత, కరిమాంచలం హర్షిని, దర్ర జమున లకు పాలకవర్గం చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిక్కల నవీన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అధ్వాన్నంగా సింగరేణి ఆర్థిక పరిస్థితి

**కొత్త గనులు వస్తనే సింగరేణికి మనుగడ**

**గుర్తింపు కాలపరిమితి ఇంకా ఉంది**

**ఎఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**

**రామగిరి, ప్రభాతవార్త:**



సింగరేణికి చెందిన బొగ్గు, విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వంకు చెందిన విద్యుత్ సంస్థలు వాడుకొని రూ.47 వేల కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారని, వాటిని ఇంత వరకు సింగరేణికి చెల్లించకపోవడంతో సంస్థ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 3 సెంటినరీకాలనీలోని కెవెల్ మహేంద్ర భవన్‌లో ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్ ఆధ్వర్యంలో, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి పడ్డ బకాయిల కారణంగానే సంస్థలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోయాయని, ముఖ్యంగా కార్మికులకు ప్రతి నెలా వేతనాలు చెల్లింపులకు సంస్థ బ్యాంకు నుండి అప్పులు చేసి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సింగరేణికి కొత్త గనులు వస్తేనే మనుగడ కొనసాగుతుందని, లేకుంటే సంస్థ భవిష్యత్తులో కొనసాగడం కష్టమని, కొత్త గనులు ప్రైవేటుకు ఇవ్వకుండా సింగరేణికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి శాశ్వతమైన సిఅండ్ఎండి, డైరెక్టర్ ఫైనాన్స్‌ను నియమించకపోవడం వల్ల గుర్తింపు సంఘం ఎఐటియుసితో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్‌లపై అమలు కోసం సర్క్యులర్ జారీ కాకా కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని వారు పేర్కొన్నారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసుల సమస్య, మెడికల్ బోర్డును నిర్వహించకపోవడం, సొంత ఇంటి పథకం అమలు, పెర్క్స్‌పై ఇన్ కం టాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, వివిధ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చి నెలలు గడిచినా ఇంత వరకు పరిష్కారం చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యంల్లి చేస్తుందని వారు ఆరోపించారు. గుర్తింపు సంఘం కాల పరిమితి సెప్టెంబర్ 26 వరకు ఉందని, అయినప్పటికీ కార్మికులను కొన్ని కార్మిక సంఘాలు తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఎఐటియుసి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైవివ రావు, ఎంఆర్‌సి రెడ్డి, డిటి రావు, వెంకటస్వామి, తదితరులున్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**రామగిరి, ప్రభాతవార్త:**



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు. పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గుల వేశారు. అదేవిధంగా సంక్రాంతి పండగ విశిష్టతలో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు వంద మంది పాల్గొన్నారు. ఇందులోని విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.1,116లు, ద్వితీయ బహుమతిగా రూ.516, తృతీయ బహుమతిగా రూ.316లతో పాటు ఐదు కన్సోలేషన్ బహుమతులుగా రూ.116లని ముఖ్య అతిథి కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమార స్వామి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీపాద కప్ క్రికెట్ మెగా టోర్నమెంట్

**మంథని ప్రభాతవార్త;.**

సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని మంథని పట్టణంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ విజేతకు మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి యాభై వేల రూపాయలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాజీ స్పీకర్ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం క్రికెట్ టోర్నమెంట్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు పోలు శివ, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ నాయకులు పేరవేన లింగయ్య, దొరగొర్ల శ్రీనివాస్, ఎల్లంకి వంశీ,పెరుగు తేజ, టి రాజు,పార్శవేన మోహన్, కేక్కర్ల సందీప్, పెంటరి రాజు,మారుపాక పవన్, మారుపాక పుష్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కనువిందు చేసిన లేడీస్ క్లబ్ బొమ్మల కొలువు

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 పరిధి సెక్టార్ 3 కాలనీలోని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బొమ్మల కొలువు కనువిందు చేసింది. స్థానిక ఎన్‌సిఓఎ క్లబ్‌లో నిర్వహించిన బొమ్మల కొలువుకు ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య అధ్యఓత వహించారు. డైరెక్టర్స్ సతీమణులు మాలతి సూర్యనారాయణ, విజయలక్ష్మి ్ర వెంకటేశ్వర్లు, పద్మావతి తిరుమల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ రకాల దేవతా బొమ్మలతో చేసిన ప్రతిమలు, సంక్రాంతి పర్వాన్ని ప్రతిబింబించేలా రంగవల్లులు, గంగిరెద్దులు డూడూ బసవన్నా, గ్రామ జీవితంలో మమేకమైన పశు పక్షాదులు, చేద బావి, పూరిల్లులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు కార్యాలయ అధికారిణులు చేసిన నృత్యాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 జిఎం మధుసూదన్, ఆర్జీ 2 ఎస్ఓటూజిఎం రాముడు, రెస్క్యూ జియం శ్రీనివాస్ రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి అరవింద్ రావు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, డాక్టర్ మహిపాల్, సేవా సమితి కోఆర్డినేటర్ గొర్రె అనూష తదితరులున్నారు.

## 12న శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథ యాత్ర

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**

ఈ నెల 12న పెద్దపల్లి జిల్లాకు శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథ యాత్ర చేరుకోందని శ్రీ సత్యసాయి సేవా సమితి వారు తెలిపారు. శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని అఖిల భారత దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవాన్‌శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథ యాత్ర తెలంగాణా రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ నెల 5న వైభవంగా ప్రారంభమై పెద్దపల్లి జిల్లాకు ఈ నెల 12న చేరనుందని తెలిపారు. 13, 14, 15 తేదీలలో జిల్లాలో అత్యంత వైభవోపేతంగా ఈ రథ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. 13న కల్వచర్ల, సెంటినరీకాలనీ, యైటింక్లయిన్ కాలనీ, కమాన్‌పూర్, గుండారంలో రథయాత్ర కొనసాగి, గుండారం వద్ద స్వామివారి రథము సుల్తానాబాద్ వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి కన్వీనర్లు, సమితి కార్యవర్గ సభ్యులు, భజనమండలి కన్వీనర్లు, యాక్టివ్ సభ్యులు, యూత్ సభ్యులు, మహిళా సభ్యులు, భక్తులు, పెద్దలు. పిల్లలు అందరూ స్వామి వారి ప్రేమ ప్రవాహిని రథ యాత్రలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# మంథని వార్త



## శ్రేష్ఠ కిడ్స్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**మంథని ప్రభాతవార్త;**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని శ్రేష్ట స్కూల్లో శనివారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల పేరెంట్స్ మధ్య ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధి గా ప్రభుత్వ వైద్యురాలు కొండపర్తి అఖిల పాల్గొని గెలుపొందిన పేరెంట్స్ కు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు,టీచర్స్, పిల్లలు చాలా సంతోషంగా నిర్వహించుకోవడం జరిగిందని స్కూల్ కరెస్పాండెంట్ సిరిపురం క్రాంతి కుమార్, డైరెక్టర్ సిరిపురం హిమబిందు, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తెలిపారు.

## మంథని ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

**మంథని ప్రభాతవార్త;**



జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం మంథని డిపో లో డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మెయింటెనెన్స్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిజిఎస్ ఆర్టీసీ గ్యారేజీ లో మెకానిక్ సిబ్బంది ఆర్టీసీ బస్సులను చక్కటి మెయింటైన్ చేయటం వలన రోడ్లపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా దోహద పడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా మెయింటైన్ విభాగంలో ప్రతిభ కనబరచిన మెకానిక్ ఆర్. రమేష్ శ్రామిక్ జే. సంపత్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజిల్, మెకానికల్ సూపరిండెంట్ ఇక్బాల్, సెక్యూరిటీ కానిస్టేబుల్ సాగర్, సిస్టం సూపర్వైజర్ రాజబాబు, ఎస్ డి ఐ గోపాల్, కేకే రెడ్డి తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల్లో క్రికెట్ టోర్నమెంట్ల జోరు

### -గ్రామాల్లో జోష్‌లో యువత

**మంథని ప్రభాతవార్త;**



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం కళాశాలలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో గ్రామాలకు చేరుకున్న సరదాగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించుకుంటూ సందడి చేస్తున్నారు. మంథని పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్ జోరుగా జరుగుతున్నాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్ల తో యువత అంతా మైదానాల వద్ద కొలువు తీరి ఉంటున్నారు. మంథని పట్టణం లో నిర్వహిస్తున్న శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రైజ్ మనీ లక్ష రూపాయలు కాగా రెండో బహుమతి రూ.50 వేలు, అదేవిధంగా శ్రీపాద కాలనీలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో ప్రైజ్ మనీ రూ.30 వేలు బిట్టు పల్లి గ్రామంలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో ప్రైస్ మనీ రూ.10 వేలుగా ప్రకటించి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మండలం లోని పలు గ్రామాల్లో సంక్రాంతి సెలవుల్లో యువత క్రికెట్ ఆటలో నిమగ్నమైపోయారు. ఈ క్రికెట్ పోటీల తో యువతలో ఐక్యత పెరుగడంతో పాటు స్నేహభావం కూడా పెంపొందే అవకాశాలున్నాయి.

## యంగ్ అచీవర్స్ అవార్డ్ అందుకున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థుల నుండి జ్యూరీ కమిటీ అవార్డులకు ఎంపిక చేయగా..ఇందులో భాగంగా మెటుపల్లి వాసి, అనుదీప్ దురిశెట్టి కలెక్టర్ ని పబ్లిక్ లైఫ్ కేటగిరీ లో ప్రతిభావంతమైన సేవలు చేస్తున్నందుకు గాను యంగ్ అచీవర్స్ అవార్డు ను రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హైదరాబాద్‌లో శనివారం అందజేశారు.అనుదీప్ ప్రస్తుతం ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా సేవలు అందిస్తుండగా..ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. రాజస్తాన్ లోని బిట్స్ పిలానీ విద్యాసంస్థ తనను తీర్చిదిద్దిందని,అందుకు తన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిర్లా గ్రూప్ సంస్థల చైర్మన్ కుమారమంగళం బిర్లా వర్చువల్ గా ప్రసంగించి అభినందనలు తెలిపారు.కాగా మెట్‌పల్లి వాసి ఖమ్మం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కు అవార్డు దక్కడం పట్ల మెట్‌పల్లి ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతులు ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



రైతులు ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో శనివారం ఉచిత వైద్య పశు శిబిరాన్ని ప్రారంభించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా, పశువులకు అన్ని రకాల చికిత్సలు చేయడానికి మేఘ పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అన్ని విధాల చికిత్సలను ఉచితంగా అందిస్తుందన్నారు. రాబోవు వారం రోజుల్లో మండలంలోని మిగతా క్లస్టర్లలో పశువైద్య శిబిరాలలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మోకినిపెల్లి గోపాల్, పశువైద్యాధికారి హేమలత, జిల్లా గోపాలమిత్ర సూపర్వైజర్ నరసయ్య, మాజీ ఎంపిటిసి కడారి సుప్రియ తిరుపతి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెట్ల కిషన్, ఉప సర్పంచ్ కుంచె రాజేందర్, వార్డ్ సభ్యులు అయితర గంగాధర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అశోక్, కారోబార్ మల్లయ్య , సిబ్బంది వి ఏ మతిన్, ఓఎస్ వినీత్,గోపాల మిత్రులు తిరుపతి, జానీ పాషా, శంకరయ్య, వంశి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప సర్పంచ్, వార్డు సభ్యురాలు

రామగిరి, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి వాకటి శ్రీహరి ముదిరాజ్‌ను రామగిరి మండలం రాజాపూర్ ఉప సర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, వార్డ్ సభ్యురాలు కాల్వ రజిత శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌గా ఎన్నికైన కలవేన శ్రీకాంత్ ముదిరాజ్‌ను మంత్రి సన్మానించి, అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు ముందుండి పని చేయాలని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

### -ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు స్టేషనరీ దుకాణాలు,గాలి పటాల విక్రయ కేంద్రాలలో నిషేధిత చైనామాంజా విక్రయాలపై విస్తృత తలిఖీలు నిర్వహించారు. చైనా మాంజ వలన కలిగే ప్రమాదాల గురించి వ్యాపారస్తులకు వివరించారు.చైనా మాంజా తో గాలిపటాలు ఎగరవేయడం ద్వారా పిల్లల వేళ్లు తెగడంతోపాటు మనుషులకు ద్విచక్ర వాహనదారులకు పిల్లల ప్రాణాలకు పశుపక్షాదులకు తీవ్రమైన ప్రాణ ప్రమాదం ఉందన్నారు. గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ ఎగురవేయాలన్నారు.ఎవరైనా నిషేధిత చైనా మాంజా విక్రయించిన నిల్వ ఉంచిన రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎం కృష్ణ కసాగర్ రెడ్డి హెచ్చరించారు.వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## తీగల ధర్మారంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలం తీగల ధర్మారంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న చీరలను గ్రామ సర్పంచ్ పందిరి అశోక్ తమ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలిసి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రషీద్, వార్డు సభ్యులు, గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## 12న సిఎం కప్ 2వ ఎడిషన్ టార్చ్, క్రీడా జ్యోతి ర్యాలీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సిఎం కప్ 2వ ఎడిషన్‌లో భాగంగా ఈ నెల 12న టార్చ్, క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ.సురేష్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ఇంతకుంట విజయ రమణా రావు పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నెల 12న ఉదయం 10గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమై బస్టాండ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 6వ రోజు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోనీ రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ కళాశాల వారు ఆరవ రోజు శనివారం జాతీయ సేవా పథకం ప్రత్యేక శీతాకాల శిబిరం నిర్వహించారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత కొండ రవి యాదవ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా వాలంటీర్లు, యువత చెడు వైపు వెళ్లకుండా దోహద పడుతాయి అని అన్నారు. స్వామి వివేకానంద అడుగూ జాడల్లో నడవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో 50మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం, స్వచ్ భారత్, పెన్షన్లు, ఓటర్ సర్వే అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎంఏ సమద్,అధ్యాపకుడు ఖాదర్, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు







## ఓసి సింహగర్జనను సక్సెస్ చేయాలి

### -ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం నేడు వరంగల్‌లో నిర్వహించనున్న ఓసిల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలనీ ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్నలు కోరారు. శనివారం కిషన్ రెడ్డి, రాజన్నలు బుగ్గారంలో మాటాడుతూ ఓసిల డిమాండ్ల సాధనకోసం రెడ్డి, వైశ్య, వెలమ, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి కుల బంధువులందరు ఐకమత్యంతో ఉంటే డిమాండ్లు సాధించుకోవచ్చని పేర్కొన్నారు.ఆదివారం సభకు జగిత్యాల జిల్లా నుండి ఓసి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని కిషన్ రెడ్డి, రాజన్న లు విజ్ఞప్తి చేశారు.

## బ్రహ్మశ్రీ మాడుగుల నారాయణమూర్తిచే అష్టావధానం

ధర్మపురి,ప్రభాతవార్త.





ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళావేదికపై శనివారం బ్రహ్మశ్రీ మాడుగుల నారాయణమూర్తి చే అష్టావధాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం 8 మంది పృచ్ఛకులు తెలుగు భాష సాహిత్యం, పద్యాలు, వివిధ అంశాలపై అడిగిన ప్రశ్నలకు నారాయణమూర్తి ప్రశ్నల కనుగుణంగా బదులిచ్చారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత అధ్యాపకులు కొరిడె విశ్వనాథ శర్మ అధ్యక్షత వహించగా,పృచ్ఛకులుగా సంగనభట్ల చిన్న రామకృష్ణయ్య, బక్కశెట్టి మల్లేశం, జన్మంచి నరసయ్య, పెండ్యాల చంద్రశేఖర్, పెండ్యాల మహేందర్, పనతుల వరలక్ష్మి, గొల్లపల్లి గణేష్, గాజుల మహేందర్ లు పాల్గొన్నారు. ఆహ్వానితులుగా గుండి రాంకుమార్, సంచాలకులుగా భోగ శివప్రసాద్ లు వ్యవహరించిన ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం మాజీ చైర్మన్ సంగనభట్ల దినేష్ , ఆలయ అధికారులు ,సిబ్బంది, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జి త్రీ జిఎం కలిసిన కన్నాల సర్పంచ్

మంథని ప్రభాతవార్త;



సింగరేణి ఆర్ జి 3 జిఎం సుంకర మధుసూదన్ ను శనివారం మంథని మండలం కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం కన్నాల గ్రామ సమస్యలను రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది.గ్రామంలో సమస్యలను జిఎం దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించి తప్పకుండా పరిష్కారం చేస్తానని తెలిపినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంగ దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆడబిడ్డ కళ్లలో సంతోషమే లక్ష్యం

## కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:





ప్రతి ఆడబిడ్డ కళ్లలో సంతోషం చూడడమే తన లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్షమని స్పష్టం చేశారు. అంతర్గాం మండలం గోలివాడ సమ్మక్క-సారక్క జాతర ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ.31 లక్షల 3 వేల 596 విలువైన చెక్కులను శనివారం పంపిణీ చేశారు. స్థానిక నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబం ఒక్కటి కూడా మిగలకుండా సంక్షేమ పథకాలు అందించడమే తన ధ్యేయమన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతర్గాం మండలంలో రూ.2 కోట్లతో, పాలకుర్తి మండలంలో రూ.2 కోట్లతో మహిళా భవన్ ఫంక్షన్ హాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా బలంగా నిలిచేలా ఈ వసతులు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రతి గల్లీ, ప్రతి గ్రామంలో రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి బుద్ధుల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీసు బందోబస్తు కట్టుదిట్టం

### గోదావరిఖని ఎసిపి మడత రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





నేడు గోదావరిఖనిలో మంత్రుల బహిరంగ సభకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు గోదావరిఖని ఎసిపి మడత రమేష్ తెలిపారు. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు హాజరు కానున్న నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గనే పోలీస్ అధికారులు, సిబ్బందికి స్థానిక మార్కండేయకాలనీలోని శ్రీ రాజ్యలక్ష్మి గార్డెన్స్‌లో గోదావరిఖని ఎసిపి మడత రమేష్ శనివారం బ్రీఫింగ్ నిర్వహించారు. సభా ప్రాంగణంలో వేదిక, పబ్లిక్ గ్యాలరీ, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, వివిపి, పబ్లిక్ వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, సభకు హాజరు అయ్యే వారి కోసం ఏర్పాట్లు చేసిన భోజనాల ప్రాంతంలో, తదితర భద్రత ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సభ ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి ప్రతాప్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు ఇంద్రసేనా రెడ్డి, రవీందర్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, టూటౌన్ సిఐలు ప్రసాద్ రావు, లింగమూర్తి, మంథని సిఐ బి.రాజు, రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఒకే విడతలో మున్సి'పోల్స్'

### -117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లకు పోలింగ్

### -రామగుండం కార్పొరేషన్‌కూ అదే షెడ్యూల్

### -17-24 మధ్య షెడ్యూల్ విడుదలకు అవకాశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సన్నాహాలు చేస్తోంది. ఇందులో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు కూడా భాగమవనున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 17 నుంచి 24వ తేదీల మధ్య ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. నోటిఫికేషన్ అనంతరం నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణతో పాటు అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపుకు సుమారు వారం రోజుల సమయం ఇవ్వనున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఎన్నికల ప్రచారానికి అవకాశం కల్పించనున్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత వారం నుంచి 10 రోజుల పాటు ఎన్నికల ప్రచార కార్యక్రమం జరగనుంది. ఈ సమయంలో రాజకీయ పార్టీల నేతలు ఇంటింటి ప్రచారం, రోడ్డు షోలు, బహిరంగ సభలతో ఓటర్లను ఆకర్షించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రచారం ముగిసిన అనంతరం ఒకే రోజున పోలింగ్ నిర్వహించి, పోలింగ్ జరిగిన రెండో రోజే ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను ఫిబ్రవరి 15లోగా పూర్తిచేయాలని ఎన్నికల కమిషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు వీటిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. రాబోయే రోజుల్లో షెడ్యూల్ విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ సందడి మరింత పెరిగే అవకాశముంది.





## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల/ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది, ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున కొండపైకి చేరుకున్నారు, కోనేరు స్నాన ఆచరించి భక్తులు శ్రీ స్వామివారి దర్శనానికి క్యూలైన్లో బారులు తీరారు, సమ్మక్క జాతర నేపథ్యంలో వేములవాడ దర్శనం అనంతరం కొండగట్టుకు భక్తులు చేరుకోవడంతో ఆలయ పరిసరాలన్నీ రద్దీమయమయ్యాయి, కాగా వివిధ ప్రాంతాల్లోని వచ్చిన భక్తులు శ్రీ స్వామివారి సన్నిధిలో మొక్కులు తీర్చుకొని దర్శించుకున్నారు, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో భక్తులకు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం

### -పండుగకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### -అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సంక్రాంతి పండగ దృష్ట్యా చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. ఊరికి వెళ్లే వారు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం అని రాత్రి వేళల్లో గస్తీ ని ముమ్మురం చేశామని ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని సూచించారు.

## జగిత్యాల ఒక ఎడ్యుకేషన్ హబ్

### -నలుగురికి ఉపాధినిస్తున్న వ్యక్తి భాస్కర్

### -మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల ఎడ్యుకేషన్ హద్దుగా విరిజిల్లుతున్నదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉమ శంకర్ గార్డెన్ లోశనివారం నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...25 సంవత్సరాలుగా జగిత్యాల పట్టణంలో కళాశాల నిర్వహిస్తున్న భాస్కర్ ని అభినందించారుతాను కాకుండా తనతో పాటు నలుగురికి ఉపాధి కలిపిస్తున్న వ్యక్తి భాస్కర్ అని అన్నారుజగిత్యాల ఒక ఎడ్యుకేషన్ హబ్ అని అన్నారుఆరు పర్యాయాల రాజకీయ జీవితంలో విద్యకు ప్రాధన్యత ఇచ్చాను అని అన్నారుజగిత్యాల పట్టణంలో స్వంత భవనాలలో ప్రభుత్వ పాఠశాలలు కాలశాలలు సమకూర్చాను అని అన్నారుజగిత్యాల నియోజకవర్గంలో జేఎన్టీయూకళాశాల వ్యవసాయ కళాశాల ఐటీఐ కలశాల ఎక్కడ లేని విదంగా జగిత్యాలలో మనం తీసుకువచ్చాం అని అన్నారునేతాజీ కళాశాల భవిష్యత్తులో డైమండ్ జూబ్లీ గోల్డెన్ జూబ్లీ కూడా చేసుకునే విదంగా ముందుకు వెళ్లాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సింగం భాస్కర్ , అధ్యాపకులు ఉపాధ్యాయులు కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ కు సన్మానం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

నూతనంగా ఎంపికైన ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు,ఉప సర్పంచ్ నాగరాజు శర్మ తో పాటు పాలకవర్గాన్ని గ్రామ యాదవ,కురుమ సోదరులు శనివారం ఘనంగా సన్మానించారు.పాలక వర్గ సభ్యులందరిని శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలోసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునికి జన నీరాజనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



టీపీసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికైన మానకొండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు శనివారం జనం నీరాజనము పలికారు.నూతనంగా ఎంపికై హైదరాబాద్ నుండి కరీంనగర్ విచ్చేసిన సందర్భంగా గుండ్లపల్లె స్టేజి వద్ద మండల నాయకులు అయనను గజ మాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి లు రమణారెడ్డి,ఐలయ్య యాదవ్,ఆయా గ్రామాల సర్పంచులు,నాయకులు మహేందర్ రెడ్డి,సంజీవ్,రాజు, తిరుపతి,రమేష్ తదితరులు ఉన్నారు

## గోదా రంగనాథ స్వామి కళ్యాణానికి బిఆర్ఎస్ నేతకు ఆహ్వానం..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో ఈనెల 14వ తేదీన జరిగే కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ ను సర్పంచ్ సదానందం,గ్రామస్తులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్,మాజీ సర్పంచ్ నవీన్ రావు,రంగు శ్రీనివాస్,చిన్నా రావ్,శ్రీరామ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## మధ్య మానేరు నీటి విడుదల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు,కందికట్కూర్ రైతుల సాగు నీరు అవసరాలను దృష్టిలో పెట్టుకొని శనివారం అధికారులు మధ్య మానేరు రిజర్వాయర్ నుంచి కాలువకు నీరు విడుదల చేశారు.గ్రామాల రైతుల కోరిక మేరకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ అధికారులు మిడ్ మానేరు రిజర్వాయర్ స్పిల్ వే రెడియల్ గేట్లు ఎత్తి 250 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. నీరు విడుదల చేయడంతోకాలువ ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవాం

:గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ కళాశాల ప్రాంగణంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారము మాజీ కేడి సిసిబి చైర్మన్ కొండూరు రవీందర్రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, మండల బిఆర్ఎస్, కాంగ్రెస్ అధ్యక్షులు పాపా గారి వెంకట స్వామి గౌడ్, హమీద్, వార్డ్ సభ్యులు ఎగదండి స్వామి, పిట్ల శ్రీమతి, రెడ్డి మల్ల రాజనర్సు, ముస్తఫా నగర్ ఉపసర్పంచ్ శివంది దేవేందర్, నాయకులు హనుమంత రెడ్డి రాజు లతోపాటు పలువురు నాయకులు క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## శుభోదయ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ సంక్రాంతి సంబరాలకు ఎస్ఐ ఉపేందర్ చారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంక్రాంతి రంగవల్లి ముగ్గులు,కైట్ ఫెస్టివల్ భోగి మంటలు వేసి విద్యార్థులు వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.హరిదాసు వేషధారణ,పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లతారెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ పద్మశ్రీ,పిఈటి అజయ్ కుమార్,కంప్యూటర్ శ్రీనివాస్,సిరిసిల్ల బ్రాంచ్ పాఠశాల ఇంచార్జ్ లావణ్య,అకాడమిక్ ఇంచార్జ్ సాయి ప్రియ,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## విద్యుత్ సమస్యల పరిష్కారానికే పొలం బాట

తంగళ్ళపల్లి,ప్రభాత వార్త..

తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పొలం బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ ప్రమాదాల నివారణలపై తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు వివరించడం జరిగిందని అన్నారు.నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో తీసుకోవాల్సిన చర్యల గురించి తెలిపారు.వ్యవసాయ పొలాల వద్ద ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ల వద్ద సమస్యలు ఏర్పడితే రైతులు నేరుగా మరమ్మతులు చేయవద్దని అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారి ద్వారానే పనులు చేయించాలని అన్నారు.లేదంటే విద్యుత్ ఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని రైతులను హెచ్చరించారు.సెస్ సంస్థ మనందరిదని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య,ఏడిఈ గోపీనాథ్,ఏఈ మధుకర్,విద్యుత్ సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




## నాగంపేట సర్పంచ్ కు సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నాగం పేట గ్రామ సర్పంచ్ మద్దుల రాజి రెడ్డిని శనివారం సన్మానించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి కి చెందిన డాక్టర్ కొండ ఆంజనేయులు గౌడ్, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ లు రాజిరెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## దేవాలయ టెండర్లలో 65 లక్షలు లాభం

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి

10 శ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు శనివారము రోజున దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణాధికారి బాలకృష్ణ పర్యవేక్షణలో హెచ్1, ఎల్1 టెండర్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం ముందు నిర్వహించారు. అందులో భాగంగా వివిధ హక్కులను పాఠశాలలు టోల్ గేటు నిర్వహణ చేయు హక్కు గండికోట రాజు,రూ.40,00,116.00,కొబ్బరిచిప్పలు సేకరించుకొను హక్కు వడ్లకొండ పరశురాములురూ.82,66,666.00,టాయిలెట్ బ్లాక్ నిర్వహణ శ్రీ వాల్మికి సఫాయి కార్మికసంక్షేమ సంఘం 12,75,000.00,కూల్డ్రింక్స్ అమ్ముకొను హక్కు కొండకింది ధనుంజయ రెడ్డిరూ. 18,50,051.00, హెటల్ నిర్వహణ హక్కుఈసరం వంశీ రూ.10,16,000.00,వస్త్రములు సేకరించుకొను హక్కు బి. లింగస్వామి రూ.5,99,999.00, క్యారీబ్యాగులు విక్రయించు హక్కు ఎ. పరుశురాం రూ.4,10,000.00, షాపు నెం.2 నందిసర్కిల్ దగ్గర దయ్యాల శంకర్ రూ.4,55,555.00షాపు నెం.4 నందిసర్కిల్ దగ్గర వంపు అనిత రూ.1,80,500.00,షాపు నెం.5 నందిసర్కిల్ దగ్గర డి. శంకర్ రూ.3,50,000.00,షాపు నెం.6 నందిసర్కిల్ దగ్గర దాసోజు పద్మ రూ.3,75,125.00,ఆవులకు పచ్చిగడ్డి అమ్ముకొను హక్కు ఆకుల ఉపేందర్రూ.10,25,000.00.పై 12 టెండర్లకు గాను గత సంవత్సరం రూ॥ 1,21,36,777.00 రాగా ప్రస్తుత సంవత్సరం రూ॥ 1,87,34,528 లుగా వచ్చినది. ఇది గత సంవత్సరం కంటే రూ॥ 65,97,751.00లు అధికంగా వచ్చియున్నదని దేవస్థాన కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, దేవస్థాన ప్రధానార్చకులు శ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి

పెద్దవూర జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన శిరసనగండ్ల నరసింహారావు కుమారుడు కాంట్రాక్టర్ ప్రదీప్ శిరీషల చిన్న కుమార్తె యోషిత లక్ష్మి ॥ అనసూయ జన్మదిన వేడుకలు హైదరాబాదులో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి హాజరై చిన్నారుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, ఉపేందర్ రెడ్డి, పగడాల నాగరాజు, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 10

ఇటీవలి అనారోగ్యం కారణంగా శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నార్కట్పల్లి మండల మాజీ జడ్పిటిసి,మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ను నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం ఆయన నివాసంలో కలుసుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. సత్తయ్యను పరామర్శించిన వారిలో పసునూరి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, బోయపల్లి శ్రీనివాస్, పుల్లెంల మహేష్,దుబ్బాక శ్రీధర్, పుల్లెంల వెంకట్, నడింపల్లి మహేష్,నడింపల్లి నాగరాజు,బొబ్బలి శ్రవణ్, జెనిగే నాగరాజు, వడ్డేపల్లి నాగరాజు, మట్టిపల్లి రాజు, ఎస్ కే జానీ, నాంపల్లి శ్రీనివాస్, బొబ్బలి గిరి,బొబ్బలి దేవేందర్,మండల,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి పై అసత్య ప్రచారాలు తగదు

గుర్రంపోడు, జనవరి 10 ప్రభాతవార్త

:తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురించి సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల్లో వస్తున్న వార్తలను మాజీ ఎంపీపీ చలమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి ఖండించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.మంత్రి జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన ప్రతిష్టను దెబ్బతీయడానికే కొందరు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు,రాజకీయ లబ్ది కోసం చేసే ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆమె అన్నారు

## ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు, సెలవులు, వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, చోరీలు, ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు, గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు. అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీ టీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా, రికార్డింగ్ జరుగుతోందా, ఇనెట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు, ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ పేర్కొన్నారు.

## ఫొటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నీలో విజేత మంథని జట్టు

రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లడె రవి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఫొటో గ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్‌లో మంథని జట్టు విజేతగా నిలిచింది. ఈ నెల 5న ప్రారంభమై ఐదు రోజులపాటు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీగా సాగింది. ఫైనల్ మ్యాచ్ శనివారం జరుగగా, ధర్మారం జట్టుపై మంథని జట్టు ఘన విజయం సాధించింది. మంథని జట్టుకు రూ.12,000తోపాటు విన్నర్ ట్రోఫీ, ధర్మారం జట్టుకు రూ.8,000తోపాటు రన్నర్ ట్రోఫీ లను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లడె రవి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు క్రీడాకారులుగా రాణించాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఫోటో, వీడియోగ్రాఫర్ల మధ్య కమ్యూనికేషన్ పెంచుకునే విధంగా దోహదపడతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేసిన దాతలకు, కమిటీ సభ్యులకు, అసోసియేషన్‌ల పిఎస్‌టిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను, దాతలను, అంపైర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యకులు పల్లెర్ల ఉదయ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, కోశాధికారి మధు, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రఘుత్తోమ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివ, జగిత్యాల జిల్లా కోశాధికారి వంశీకృష్ణ, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, స్పాన్సర్స్ అభినయ్, సాయి, సుష్మా శశాంక, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్షులు, ఫోటో వీడియోగ్రాఫర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మంత్రుల సభ సందర్భంగా గోదావరిఖనిలో నేడు ట్రాఫిక్ డైవర్షన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ కార్యక్రమం సందర్భంగా మంత్రులు రానుండటంతో నేడు ట్రాఫిక్ డైవర్షన్ చేసినట్లు రామగుండం ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. గోదావరిఖని బస్ స్టాండ్‌కు వెళ్లేవారు గాంధీ చౌక్ నుండి న్యూ అశోక్ టాకీస్, జీఎం ఆఫీస్ మీదుగా బస్టాండ్‌కు వెళ్లాలని సూచించారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి గాంధీ చౌక్‌కు వచ్చే వారు జీఎం ఆఫీస్ మీదుగా వెళ్లాలని సూచించారు. మార్కండేయ కాలనీ నుండి గాంధీ చౌక్ వెళ్లే వారు కూడా మున్సిపల్ ఆఫీస్, బస్టాండ్ మీదుగా గాంధీ చౌక్ వెళ్లాలని, లేదా అశోక్ నగర్ నుంచి రీగల్ సెంటర్ మీదుగా వెళ్లాలని సూచించారు.

## క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాబాట

ఎడిఇ వెంకటరమణ




**రామగిరి, ప్రభాతవార్త:** గ్రామాలలో పేరుకపోయిన విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎడిఇ వెంకటరమణ అన్నారు. శనివారం రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై గ్రామంలోని విద్యుత్ సమస్యలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఇ వెంకటరమణ మాట్లాడుతూ గ్రామంలో ఓల్టేజ్ సమస్యలు, విరిగిన విద్యుత్ స్తంభాలు, ఐరన్ స్తంభాలు తొలగించడం, అవసరం ఉన్న చోట కొత్త స్తంభాలు వేయడం, లుపు లైన్లను సరి చేయడం, పంటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే లా చర్యలు చెప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి, సర్పంచ్ చిందం మహేష్, లైన్మెన్ శివ, వార్డ్ మెంబర్ చేతి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## నూతన జిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3 నూతన జిఎం సుంకర మధుసూదన్‌ను జిఎం కార్యాలయంలో లద్నాపూర్ కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను జిఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, గ్రామ సర్పంచ్ వనం రామచందర్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు, తోగరి చంద్రయ్య, సీనియర్ నాయకులు స్వామి గౌడ్, గొర్రె నరేష్ యాదవ్, కాసిపేట ఓదెలు, దుబాసి రంగయ్య, వేముల సత్యం, మెడగొని రాం చందర్ తదితరులున్నారు.

## పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** అంతర్గాం సెంటర్‌లో అంతర్గాం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. మండల పద్మశాలి అధ్యక్షులు ఎనగందుల శ్రీకాంత్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. పద్మశాలి సంఘం ఐక్యతతో ముందుకు సాగుతూ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. నూతన సంవత్సరంలో సంఘం మరింత బలోపేతం కావాలని, సభ్యుల సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల గౌరవ అధ్యక్షులు ఎలిగేటి లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి సామల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారు గురువయ్య, మార్త చంద్రయ్య, బండారి భూమయ్య, సాహెబ్, ఎలిగేటి చంద్రమోళి పాల్గొన్నారు. అలాగే వస్త్రం ముఠా సంఘం అధ్యక్షులు చింతకింది వెంకటేష్, బొద్దున సతీష్, చీలగని రాజయ్య, మల్లయ్య, ఐట్ల శ్రీనివాస్, వల్లాల ప్రణయ్, శివ శంకర్‌తో పాటు అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో



## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన టిపిసిసి నిజామాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ నిజామాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్ శనివారం హైదరాబాదులో కలిసి మున్సిపల్ ఎన్నికలపై చర్చించుకున్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో జగిత్యాల మున్సిపాలిటీలో సీనియర్లకే కౌన్సిలర్ టికెట్లు ఇవ్వాలని తెలిపినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పలు విషయాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.

## నూతన సంవత్సర కాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం సంబంధించిన క్యాలెండర్ను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడవాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పొలాస ధర్మపురి కొండగట్టు అయ్యగార్లచే తమకు మొదటి నుంచి అనుబంధం ఉన్నదని అన్నారు తమ ఇంటి నుండి బ్రాహ్మణ వాడ ప్రారంభమవుతుందని శ్రీరామ మందిరంలో కొంత భాగం శిథిలం కాగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రభుత్వం దాతల సహకారం చే ధ్యాన మందిరం నిర్మించుకోవడం జరిగిందని గుర్తు చేశారు నిర్మాణానికి సహకరించిన దాతలకు అధికారులకు తిరుమల తిరుపతి దేవస్థానం వారికి ఈ సందర్భంగా సహకార అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు సర్వేజనా సుఖినోభవంతు అని ప్రతినిత్యం ఆశీస్సులు అందజేసే బ్రాహ్మణ పెద్దల ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ప్రతినిధులు సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మ, మోతే ఉమాకాంత్ శర్మ, మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, కొత్తపల్లి శ్రీనివాస్ శర్మ, సిరిసిల్ల రఘుపతి శర్మ, గోవర్ధన్ శర్మ, శ్రీధర్ గణపతి, చాకుంట వేణు మాధవరావు మాధవరావు, మెట్ట కిరణ్, సిరిసిల్ల పార్థసారథి శర్మ తదితరులు పాల్గొన్నారు

## చైనా మంజాను వాడొద్దని చెప్పండి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడండి చైనామాంజను వాడొద్దని చెప్పండి అనే నినాదం ద్వారా ప్లాస్టిక్ ఏరువేత కార్యక్రమాన్ని నిర్వహించారు. కేయూ పాలగమండలి సభ్యురాలు డాక్టర్ అనితరెడ్డి ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాధిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న తీవ్ర నష్టాలను వివరించారు. పండుగల కాలంలో ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతున్న చైనీస్ మంజా వినియోగానికి "నో" చెప్పాలని, మంజా వల్ల మనుషులకు, పక్షులకు, జంతువులకు జరుగుతున్న ప్రమాదాలను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. సురక్షితమైన, పర్యావరణ హితమైన సంప్రదాయ మంజాను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైవి.గణేష్ పురుషోత్తం శ్రవణ్ కుమార్ నరేష్ బిక్షపతి శ్యాంసుందర్ శర్మ జైశీలా, మరియం, అనిల్ తదితరులు చురుకుగా పాల్గొని పెద్ద ఎత్తున ప్లాస్టిక్‌ను సేకరించడంతో పాటు, "సే నో టు చైనీస్ మంజా" అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి మాస కల్యాణం

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 10



నార్కెట్పల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ శ్రీ వారిజాల వేణు గోపాలస్వామి మాస కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్స వంలో భాగంగా స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ అర్చకులు ఆద్యంతం ఆధ్యాత్మిక భావనతో వేద మంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కల్యాణోత్సవాన్ని ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కారం పూడి కృష్ణమాచార్యులు వేణచార్యులు, ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన బిళ్ళ కంటి శ్రీకాంత్ గీత దంపతులు నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు ఉదయం స్వామివారికి అమ్మవారికి తిరుప్పావై సేవ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ధనుర్మాసలో చివరి శుక్రవారం కాగా 108 పసుపు గౌరమ్మలతో ప్రత్యేకంగా పూజలు చేసి మహిళలందరూ కుంకుమార్చన లో పాల్గొన్నారు. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా నేడు ఆలయంలో కూడారై ఉత్సవం నిర్వహించనున్నందున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు కోరారు. కార్య క్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్తులు యాద వెంకన్న సునీత, దోసపాటి విష్ణుమూర్తి. దోసపాటి రఘు, కోటయ్య,బండారు రమేష్, నల్లగొండ శ్రీనివాసులు, సామ కొండల్ రెడ్డి, ఐత రాజు రమేష్, కొప్పు నరసింహ, బెల్లీ దశరథ, పసునూరి దయాకర్, పబ్బతి శేఖర్, కర్నాటి శీను రమాదేవి, బూరుగు జనార్ధన్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉషయ్య జన్మదిన వేడుకలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 10



నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నార్కెట్పల్లి మండల కేంద్రంలోని శబరి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మున్ముందు మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని నిత్యం ప్రజాసేవ చేసే వ్యక్తికి పార్టీలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పుట్టినరోజు సందర్భంగా ఉదయాన్నే ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల



రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజ, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఆయన జన్మదిన వేడుకలకు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షునిగా మండలంలోని ప్రతి గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలను పొందిన ఉషయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి అందరికీ సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
## డీఎస్పీ శ్రీనివాసరావు

డిండి, జనవరి 10, ప్రభాతవార్త,



కొత్తగా ఎన్నికైన సర్పంచులకు శనివారం రోజున మండల కేంద్రంలోని ఎలకుర్తి జైపాల్ గార్డెన్ యందు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలకు సహకరించాలని, గ్రామంలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా చూడాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా ఉండేందుకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ, పీసీలు హుస్సేన్, వెంకటేష్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ క్యాన్సర్
## సింగం నాగరాజుకు ఆర్థిక.....

నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 10

నల్లగొండ జిల్లా. నిడమనూరు మండలం. ఎర్రబెల్లి గ్రామానికి చెందిన సింగం నాగరాజు బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతూ నల్లగొండ లోని ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అప్పన్న హస్తం కోసం మన ఆపద్బాంధవ్ ఫౌండేషన్ వారిని సహాయం కోరగా ఆపద్బాంధవ్ ఫౌండేషన్ టీం సభ్యులు వెంటనే స్పందించి ఆపద్బాంధవ్ ఫౌండేషన్ 200/ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ద్వారా ఫండ్స్ కలెక్ట్ చేసి ఈ రోజు నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు, చేతుల మీదగా ఆ బాధిత కుటుంబానికి 37,300/ రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశి కుమార్, ఉపాధ్యక్షులు పొట్టపొంగ గణేష్ ( సంజు ), జక్కల స్వప్న, దూదిమెట్ల సాయి కుమార్, రామోజీ శ్రీకాంత్, బాజా అరుణ్, చిలుక వెంకట్, మేడి సురేష్, మేడి హరికృష్ణ, మరపాక రిషి, భీమనపల్లి శ్రీకాంత్, కట్టెబోయిన శివకుమార్ యాదవ్, జక్కల జానీ తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞానోదయ కళాశాలలో
## ముందస్తు సంక్రాంతి సంబరాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు గంగాసాగర్ , నైనా

**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఐఎంఏ అధ్యక్షులు ప్రముఖ డాక్టర్ జంగిటి గంగాసాగర్, బంగారు నైనా పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మన తెలుగు సాంప్రదాయాలు హైందవ ధర్మం పాటించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. తెలుగు సంప్ర దాయాలను మరిచిపోవద్దని సనాతన ధర్మాన్ని మనందరం పాటించాలని మన సాంప్రదాయ పండుగల వేడుకలును కుటుంబ సభ్యులతో సమేతంగా పిండి వంటలతో ఆనందంగా జరుపుకోవాలని అలాగే ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం గాంధీ హాస్పిటల్ లో స్త్రీల వైద్య నిపుణులుగా శిక్షణ పొందుతున్న డాక్టర్ బంగారు నైనా ను ఈ సందర్భంగా గజమాలతో కళాశాల కరస్పాండెంట్ సిబ్బంది ఘనంగా సన్మా నించారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ... మన కళాశాల ఆధ్వర్యంలో ఈ సంక్రాంతి ముందస్తు పండుగ మీ మధ్య జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఆనందంగా ఉందని అలాగే గాంధీ హాస్పిటల్ లో డాక్టర్ గా ప్రాక్టీస్ చేస్తున్న బంగారు నైనా ను ఇక్కడ మీ ముందు గజమాలతో సన్మానం చేయడం మీకు ఆదర్శంగా ఉంటారనే ఉద్దేశంతో ఇక్కడకి పిలిచి సన్మానం చేయడం జరిగిందని మీరు కూడా ఇలాగే ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట కుమార్ వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదాదేవి కళ్యాణానికి రండి..

బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘుకు ఆహ్వానం



**మెట్పల్లిటౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామంలో ఈనెల 12న జరిగే గోదాదేవి కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘును శనివారం మెట్లచిట్టాపూర్ గ్రామ సర్పంచ్ సుంకెట గంగాధర్ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మెట్ పల్లి పట్టణంలోని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కాగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మెట్లచిట్టాపూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన సుంకెట గంగాధర్ ను బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మెట్ల చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం శేఖర్, వీడీసీ నాయకులు జనార్ధన్, తెలు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల గౌరవ వేతనం కోసం
## విప్ కు వినతి

మెట్ పల్లి,ప్రభాతావార్త:



గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెల్లాలని, వేముల వాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శనివారం కథలాపూర్ మండలంలోని భూషణ్రావుపేట లో తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు జక్కని పరందాములు కలిసి వినతిపత్రం అందచేశారు. కాగా ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకు పోయి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విప్ హామీ ఇచ్చినట్లు పరందాం పేర్కొన్నారు.

## జగిత్యాల కేజీఆర్ విద్యార్థిని నబీర అజీన్ అద్భుత ఆవిష్కరణ

### -జాతీయ స్థాయికి సేఫ్టీ స్మార్ట్ అంబ్రెల్లా

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



కామారెడ్డి జిల్లా విద్యానికేతన్ పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహించబడిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు జగిత్యాల జిల్లాలోని కే.జి.ఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నబీర అజీన్ ప్రదర్శించిన ప్రాజెక్ట్, నడిచి వెల్లేవారికి, రైతులకు, సెక్యురిటీ గార్డలకు,విద్యార్ధులకు ఉపయోగపడే సేఫ్టీ స్మార్ట్ అంబ్రెల్లా అనే విభాగంలో పాల్గొన్నది.నబీర అజీన్ విద్యార్థి జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు గైడ్ టీచర్ శ్రీనివాస్ తెలిపారు.నబీర అజీనికి ప్రశంసాపత్రాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి,ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికొలస్ ల చేతుల మీదుగా అందచేసారు.విద్యార్థి ప్రదర్శించిన ప్రతిభను డీ.ఈ.వో రాము,జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్,ఎం.ఈ.వో పరేశం, పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి,డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి,ప్రిన్సిపాల్ సనత్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ శారద,ఉపాద్యాయ బృందం, తదితరులు ప్రశంసించారు.

## సెయింట్ థెరీసా హై స్కూల్‌లో ముందస్తుగా సంక్రాంతి ఉత్సవాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల పట్టణం లోని సెంట్ థెరిస్సా హైస్కూల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులచే ముందస్తుగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది ఈ ముగ్గుల పోటీలలో విద్యార్థులు మన హిందూ సాంప్రదాయ దుస్తులు ధరించి ఎంతో సంతోషంగా ఈ సంక్రాంతి ఉత్స వాల లో పాల్గొని చక్కని ముగ్గులు వేశారు ఈ సంబరాలలో పాఠశాల కరస్పాండెంట్ టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఆదర్శ అటవీశాఖాధికారి అశోక్ రావు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఆదర్శ జిల్లా అటవీశాఖ అధికారిగా పూసాల అశోక్ రావు పేరొందారని టీ పెన్షనర్స్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ సమావేశ మందిరంలో వయో వృద్ధుల చట్టం పై అవగాహన సదస్సు, రిటైర్డ్ జిల్లా ఆటవీ శాఖ అధికారి 65 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ విస్మరించే వారు శిక్షార్హులేనన్నారు.వృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర స్థాయిలో సీనియర్ సిటీజేన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .ఆదర్శ జిల్లా అటవీశాఖ అధికారిగా,జిల్లా సీనియర్ సిటీజేన్స్ ఉపాధ్యక్షుడుగా పూసాల అశోక్ రావు చేస్తున్న సేవలను కొనియాడారు. తన పదవీ కాలంలో అడవుల సంరక్షణకు అహర్నిశలు కృషి చేసి ప్రభుత్వం నుంచి అవార్డులు పొందారన్నారు. .ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,కోశాధికారి వెళముల ప్రకాష్ రావు, ఎమ్.డి.యాకూబ్, రిటైర్డ్ అటవీశాఖ అధికారులు వి.పురుషోత్తమ రావు,బాలే శేఖర్,కే.సత్యన్నా రాయణ,ఎమ్.డి.ఎక్బాల్, ,సింగం గంగాధర్, రాజ్ గోపాల్ చారి,బండారు ముత్తయ్య,సయ్యద్ యూసుఫ్, ప్రసాద్ ,బాలయ్య,యాకూబ్ హుస్సేన్,లచ్చయ్య, జలజ,కరుణ,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. అద్యక్షులుఅయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు, కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు:మేన్నేని సురేందర్ రావు ,తాండ్ర అనిల్ రావు , యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్, పునుగోటి సురేందర్ రావు మరియు మహిళా సభ్యులు బోయినపల్లి హరిప్రియ , అయిల్నేని శ్రీలత సలహా మండలి సభ్యులు, వొద్దినేని పురుషోత్తం రావు, ముప్పాళ్ళ రామచంద్రరావు గారు మరియు మహిళా సభ్యులు సుమారు 300 మంది పాల్గొన్నారు.ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు, భోగి మంటల కార్యక్రమాల సందర్భంగా ముగ్గుల పోటీల్లో సీనియర్ విభాగంలో యాచమనేని పవిత్ర, అయిల్నేని కవిత, అల్లాల మానస ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానంలో నిలిచారు.జూనియర్స్ విభాగంలో సురభి లాస్య,కనపర్తి సాయి శ్రీజ, దన్నపునేని ప్రగ్నిక సబ్ జూనియర్స్ విభాగంలో నర్నేని ఆరోహిణి, తూకుంట్ల సమన్విక, బోయినపల్లి జాన్వీ ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానంలో నిలిచారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

మంథని ప్రభాతవార్త:

మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో పోగుల బుచ్చయ్య స్మారకర్థం ఏర్పాటు చేసిన సంక్రాంతి క్రికెట్ టోర్నమెంటును శనివారం మంథని మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న , కాచే శశిభూషణ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ ఆటల పట్ల మక్కువ పెంచుకొని ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ఈ పోటీలో మొదటి బహుమతి రూ.10వేలు రెండో వ బహుమతి రూ.5000 వేలు ఈ కార్యక్రమంలో బిట్టుపల్లి సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్, ఉప సర్పంచ్ గువ్వల రాజమల్లు, వార్డు సభ్యుడు గువ్వల రమేష్, గద్దలపల్లి ఉపసర్పంచ్ కుర్మాశెట్టి సతీష్, యూత్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు పోగుల సాగర్, పోచంపల్లి ఓదెలు కోరేవేనా కుమార్, గొల్లపల్లి శ్రీను, పుల్లె రవి, పోగుల లక్ష్మయ్య, దేవా సమ్మయ్య,చేరుకుతోట భగత్,తదితరులు పాల్గొన్నారు.

## విబిజి రామ్‌జి చట్టాన్ని రద్దు చేయాలి

### ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ సిటి జనవరి10 ప్రభాతవార్త

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలతో తీసుకు వచ్చిన వి బి జి రామ్ జి పథకాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.శనివారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), అఖిలభారత కార్మిక సంఘాల వేదిక (ఏఐసిటియు), అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య (ఏ ఐ ఏడబ్ల్యూ ఎఫ్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడారు.ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులకు సరైన ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.అలాంటి రైతాంగాన్ని కాపాడేది పోయి కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూరే విధంగా నూతన విత్తన చట్టాన్ని, కేంద్ర విద్యుత్ చట్టాన్ని తీసుకురావడం అన్యాయం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకుండానే వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా మార్చి గత చట్టానికి తూట్లు పొడిచిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి పెట్టుబడుదారులకు అనుకూలం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన కేంద్రం తీసుకువచ్చిన చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎఐకెఎఫ్ నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా స్థాయికి చందుర్తి ఉపాధ్యాయుడు

చందుర్తి ప్రభాతవార్త





చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కాపిల్ల నరేష్ ప్రాథమిక స్థాయిలో పిల్లలకు బోధించేందుకు తయారు చేసిన బోధన అభ్యసన సామాగ్రి రాష్ట్ర స్థాయి నుండి సౌత్ ఇండియా స్థాయికి ఎంపికైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఎంపికైన ఏకైక టీచర్ నరేష్ ఈనెల 7,8,9 తేదీలలో కామారెడ్డిలో జరిగిన రాష్ట్ర స్థాయి రాజ్యస్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 202526 లో భాగంగా టీచర్ ఎగ్జిబిట్ విభాగంలో తను తయారు చేసిన బోధనా భ్యాసన సామాగ్రిని ప్రదర్శనలో ఉంచారు. 33 జిల్లాల నుండి వచ్చిన ప్రదర్శనలన్నిటి నుండి టాప్ లో నిలిచారు. ఈనెల 19 నుండి 23 వరకు సౌత్ రాష్ట్రాలు పాల్గొనే సౌత్ ఇండియా స్థాయికి తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు నరేష్ మాట్లాడుతూ పిల్లలకు బోధించే సమయంలో ఉపయోగించే సామాగ్రిని ప్లాస్టిక్ వినియోగం లేకుండా కేవలం అట ముక్కలు, పేపర్ లాంటి వాటితో ఎలాంటి ఖర్చు లేకుండా, తక్కువ ఖర్చుతో అతి తక్కువ సమయంలో పిల్లలు స్వయంగా ఉపయోగించు కుంటూ గణితం, తెలుగు, ఇంగ్లీష్ నేర్చుకునే విధంగా తయారు చేయడం వల్ల ఇది చాలామందికి ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రస్థాయి న్యాయ నిర్ణేతలు తన బోధన అభ్యసన సామాగ్రిని సౌత్ ఇండియా స్థాయికి ఎంపిక చేశారన్నారు. సౌత్ ఇండియా స్థాయికి ఎంపికైన కాపీల నరేష్ ను మండల విద్యాధికారి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు.

## వేములవాడ న్యాయవాదులు,కోర్టు సిబ్బందికి క్రికెట్ పోటీలు

క్రీడలను ప్రారంభించిన సీనియర్

సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్ లకు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆదేశానుసారం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జె మనోహర్ నేతృత్వంలో శనివారం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ పోటీలను వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబులు ఒక జట్టుగా, న్యాయవాదులు ఒక జట్టుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. ఎంతో రసవత్తరంగా సాగిన క్రికెట్ ఆటను సీనియర్ సివిల్ జడ్జి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు వీక్షి ంచారు. క్రీడాకారులకు సీనియర్ సివిల్ జడ్జి టీషర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, తోపాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

## త్రినిటి హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు

### కలర్ ఫుల్ ముగ్గులతో అలరించిన విద్యార్థులు

వరంగల్ సిటి జనవరి10 ప్రభాతవార్త

ఖిలా వరంగల్ మండలం లక్ష్మి ్మ పురం (తిమ్మాపూర్ హవేలి)లో గల త్రినిటీ హై స్కూల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.త్రినిటీ ప్రిన్సిపాల్ తొగిటి లక్ష్మి ్మ నారాయణ,వైస్ ప్రిన్సిపాల్ మంజుల దేవి లు స్కూల్ స్టాఫ్ తో కలిసి ముగ్గులు (రంగోలి),కైట్ ఫెస్టివల్ పోటీలను ప్రారంభించారు